RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:113 FRIDAY ,OCTOBER 2,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :113 శుక్రవారం, అక్టోబర్ 2, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఈసీని ఆదేశించండి హైకోర్టులో పిటిషన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :** ఖైరతాబాద్ ఉపఎన్నికపై హైకోర్టులో విజయారెడ్డి పిటిషన్ వేశారు. దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేసినట్లు విజయారెడ్డి తరఫు లాయర్ వాదించారు. ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరారు. ఖైరతాబాద్ ఉపఎన్నికపై హైకోర్టులో దివంగత నేత పీజేఆర్ కుమార్తె పి.విజయారెడ్డి దాఖలు చేసిన లంచ్?మోషన్ పిటిషన్ పై 2లో




## హైదరాబాద్‌లో పాకిస్థాన్ కాస్మొటిక్స్ రూ.7 లక్షల విలువైన ఉత్పత్తులు స్వాధీనం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పాకిస్థాన్ దేశానికి చెందిన కాస్మోటిక్స్ ను హైదరాబాద్ లో టాస్క్ ఫోర్స్, సీడీఎస్ సీవో అధికారులు గుర్తించారు. సుమారు రూ.7 లక్షల విలువైన అనధికారిక బ్యూటీ ఉత్పత్తులు స్వాధీనం చేసుకుని ఐదుగురి నిందితులపై కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లో పాకిస్థాన్ దేశానికి చెందిన కాస్మోటిక్స్ ఉత్పత్తుల క్రయ విక్రయాలు కలకలం రేపాయి. హైదరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అధికారులు సంయుక్తంగా జరిపిన దాడుల్లో సుమారు రూ.7 లక్షల విలువైన పాకిస్థాన్ కాస్పోటిక్స్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. మిగతా2లో

## ఉద్యోగులు, పింఛనర్లకు ప్రభుత్వం శుభవార్త 2 డీఏలు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :** కరవు పరిస్థితులపై చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారురాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగుల్లో ఉన్న డీఏల్లో రెండు మంజూరు మిగతా12లో

# రేవంత్‌రెడ్డి గోకినా గోకకపోయినా, నేను గోకుతూనే ఉంటా

### రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌కు మరో 20, 30 ఏళ్ల వరకు ఎవరూ ఓటు వేయకుండా రేవంత్‌రెడ్డి చేస్తారు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తనపై కోపంతో సిరిసిల్ల నేతన్నలను ఇబ్బందులకు గురి చేశారని కేటీఆర్ ఆరోపించారు. అక్కడ మరణించిన నేతన్నల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఏదైనా సాయం అందుతుందని ఆశించామని, కానీ సీఎం పర్యటనలో అలాంటిదేమీ కనిపించలేదన్నారు. సీఎం, పీసీసీ చీఫ్, మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు మధ్య సిరిసిల్లకు వెళ్లారన్నారు. **తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమే** ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. తాతల కాలం నుంచి తమ ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు సిద్ధం కావాలని చెప్పారు. తమది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమేనన్నారు. కాళేశ్వరం, విద్యుత్ అంశాలపై కమిషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా ఏం తేల్చారని కేటీఆర్ ప్రశ్నించారు. ఫార్ములా-ఈ కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసుల పేరుతో రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లోని భవనాలన్నీ కేటీఆర్‌వేననిమిగతా2లో



## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు

- 65 లక్షల మంది సమాధానం ఇచ్చారు
- ఖైరతాబాబాద్‌లో 20 శాతం మాత్రమే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు.సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. హైదరాబాద్ జగ్జీవన్‌రామ్ భవన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా2లో

## హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు

### సీఎం రేవంత్ వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :** అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తప్పుబట్టారు. శివుడు, శ్రీరాముడిని వేరు చేసి మాట్లాడాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని మిగతా2లో



## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మిగతా2లో

## సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు

> తాతల కాలం నుంచి మా ఆస్తులు, మీ ఆస్తుల పై విచారణకు సిద్ధమా అని ప్రశ్నించారు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు సిద్ధం కావాలని చెప్పారు. అమెరికాలో తాను ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బులతో 2006లోనే ఒక హోటల్ పెట్టినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నాడు ఒక హోటల్ పెడితే, ఇప్పుడు మూడు హోటళ్లు అయ్యాయని మిగతా2లో

# చరిత్రకు జీవం

### నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

- పాతబస్తీలోని చారిత్రక బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కింద ఉన్న పురాతన బావి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు ప్రారంభం
- నిజాంల కాలంలో ఔషధ గుణాలున్న నీటిని అందించిన బావిగా ప్రత్యేక గుర్తింపు
- వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపకల్పన

2



## ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది చలి తీవ్రత తక్కువే వాతావరణ శాఖ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వర్షాకాలం ముగిసి నేటి నుంచి శీతాకాలం ప్రారంభమైందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు శీతాకాలం ఔట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో 18శాతం లోటు వర్షపాతం నమోదైంది. వర్షాకాలం ముగిసి నేటితో శీతాకాలం ప్రారంభమైంది. 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# రేవంత్‌రెడ్డి గోకినా గోకకపోయినా, నేను గోకుతూనే ఉంటా

సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు సిద్ధం కావాలని చెప్పారు. తమది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమేనన్నారు. కాళేశ్వరం, విద్యుత్ అంశాలపై కమిషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా ఏం తేల్చారని కేటీఆర్ ప్రశ్నించారు. ఫార్ములా-ఈ కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసుల పేరుతో రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లోని భవనాలన్నీ కేటీఆర్‌వేనని గతంలో ఆరోపణలు చేశారని, మూడేళ్లు గడిచినా ఒక్క ఆరోపణనైనా నిరూపించారా కేటీఆర్ అని ప్రశ్నించారు. "రేవంత్‌రెడ్డి ఒక్క భాషలో తిడితే, నేను



నాలుగు భాషల్లో తిడతా. రేవంత్‌రెడ్డి గోకినా, గోకకపోయినా, నేను గోకుతూనే ఉంటా. రేవంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీని మటాష్ చేశారు. కాంగ్రెస్‌కు మరో 20, 30 ఏళ్ల వరకు ఎవరూ ఓటు వేయకుండా రేవంత్‌రెడ్డి చేస్తారు" -కేటీఆర్, బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తప్ప బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన వారికి కాంట్రాక్టులు దక్కడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రాహుల్‌గాంధీ ఇతర రాష్ట్రాల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని, తెలంగాణకు మాత్రం రావడం లేదన్నారు. బీజేపీ విచిత్రమైన పార్టీ అన్న ఆయన రేవంత్‌రెడ్డి కంటే ఎక్కువ హామీలు ఇచ్చిన ఆ పార్టీ కూడా పెద్దగా చేసిందేమీ లేదన్నారు. రేవంత్‌రెడ్డి విషయంలో తాను వెనక్కి తగ్గబోనని ప్రభుత్వ వైఫల్యాలను, దోపిడీని ప్రశ్నిస్తూనే ఉంటానని కేటీఆర్ తెలిపారు.

# ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఈసీని ఆదేశించండి హైకోర్టులో పిటిషన్

దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేసినట్లు విజయారెడ్డి తరపు లాయర్ వాదించారు. ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరారు. ఖైరతాబాద్ ఉపఎన్నికపై హైకోర్టులో దివంగత నేత పీజేఆర్ కుమార్తె పి.విజయారెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేసినట్లు విజయారెడ్డి తరపు లాయర్ వాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్? నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దానం నాగేందర్ తన అఫిడవిట్?లో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు పిటిషన్ వేసినట్లు విజయారెడ్డి న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉందని, దానిపై తుది తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నిక జరపడానికి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరారు. అఫిడవిట్ దాఖలు చేయండి. దీనిపై ఎన్నికల సంఘం తరపు న్యాయవాది స్పందిస్తూ ఇది ఉపఎన్నిక అంశం కాదని వాదించారు. ఈ పిటిషన్?కు అసలు విచారణకు అర్హతే లేదన్నారు. ఇరువర్గాల వాదనలను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం అఫిడవిట్ దాఖలు చేయాలంటూ ఎన్నికల సంఘం తరపు న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. పార్టీ ఫిరాయింపుల అంశంలో దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్?ఎస్? శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనికంటే ముందుగా స్పీకర్?కు? ఫిర్యాదు చేసినా వీరి పిటిషన్?లను కొట్టివేశారు. అనంతరం స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ ఇటీవల తీర్పును వెలువరించింది. దానిపై దానం నాగేందర్ సుప్రీంకోర్టుకు వెళ్లగా అక్కడ కూడా హైకోర్టు తీర్పు సరైనదేనని న్యాయస్థానం పిటిషన్?ను డిస్మిస్ చేసింది.

# హైదరాబాద్‌లో పాకిస్థాన్ కాస్మోటిక్స్ రూ.7 లక్షల విలువైన ఉత్పత్తులు స్వాధీనం

హైదరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అధికారులు సంయుక్తంగా జరిపిన దాడుల్లో సుమారు రూ. 7 లక్షల విలువైన పాకిస్థాన్ కాస్మోటిక్స్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి, హబీబ్‌నగర్ ప్రాంతాల్లోని బ్యూటీ లేడీస్ ఎంపోరియం, బ్యూటీ క్వీన్ షాప్, ఎస్.జె. మెడికల్ షాప్‌లలో ఈ తనిఖీలు చేశారు. స్వాధీనం చేసుకున్న వాటిలో గోరీ, చాందినీ, ఫైజ్, నావియా, గోల్డెన్ పెర్ల్, నూర్ గోల్డ్, అర్జూ, ఫేస్‌ఫ్రెష్, ఫక్రా గోల్డ్ తదితర బ్రాండ్లకు చెందిన స్కిన్-వైటెనింగ్ క్రీమ్స్, సబ్బులు ఉన్నాయి. వీటిని భారత్‌లోకి దిగుమతి చేసుకునేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్, అనుమతులు లేవని CDSCO అధికారులు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ జోనల్ కార్యాలయానికి చెందిన డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు డాక్టర్ శ్రీధర్ మిట్టపల్లి, అంజన్ గౌడ్ ఈ అనధికారిక ఉత్పత్తులను పరిశీలించారు. సీడీఎస్?సీవో, డీసీజీఐ జారీ చేసిన ఉత్తర్వులలోని అనధికారిక ఉత్పత్తుల జాబితాలో ఇక్కడ స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో పరిమితికి మించి భార లోహాలు ఉండే అవకాశం ఉందని, వినియోగదారుల ఆరోగ్యానికి హానికరమైన విషపూరిత ప్రభావాలు కలిగించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రాథమిక విచారణలో ముంబైకి చెందిన ఓ డీలర్, సప్లయర్ ద్వారా పాకిస్థాన్ కాస్మోటిక్స్? హైదరాబాద్‌కు చేరుతున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వ్యాపారులు సరైన బిల్లులు, ఇన్వాయిస్‌లు లేకుండానే ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. అదనంగా ఓ గోడౌన్‌లో కూడా వీటికి సంబంధించిన స్టాక్ ఉన్నట్లు గుర్తించి వాటి వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నారు.

**నిందితులపై పలు సెక్షన్ల ప్రకారం కేసులు**

ఈ వ్యవహారంలో మహ్మద్ ఫజల్, మహ్మద్ అయాన్, మహ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ అబిద్ అలీ, సయ్యద్ ఇస్మాయిల్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంతోష్‌నగర్‌లోని మదీనా కాస్మోటిక్ దుకాణంలో కూడా ఇలాంటి ఉత్పత్తులు లభించినట్లు పోలీసులు తెలిపారు. బీఎన్ఎస్ 123, 318(4)సెక్షన్లతో పాటు డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్‌లోని 18-జ, 27-ఞ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ముంబై సప్లయర్‌తో పాటు సప్లై చైన్?లో ఉన్న ఇతర వ్యక్తులు, కాస్మోటిక్స్ దిగుమతి మార్గాలు, ఆర్థిక లావాదేవీలు, గోడౌన్‌లలోని అదనపు నిల్వలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సరైన అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా ఇతర దేశాల కాస్మోటిక్స్‌ను విక్రయించవద్దని పోలీసులు సూచించారు. ఇలాంటి సమాచారం ఉంటే డయల్-112కు తెలియజేయాలని తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది చలి తీవ్రత తక్కువే వాతావరణ శాఖ

వర్షాకాలం ముగిసి నేటి నుంచి శీతాకాలం ప్రారంభమైందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు శీతాకాలం ఔట్‌లుక్‌ను విడుదల చేసింది. ఈ సీజన్ లో తెలంగాణలో 18శాతం లోటు వర్షపాతం నమోదై ంది. వర్షాకాలం ముగిసి నేటితో శీతాకాలం ప్రారంభ మైంది. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది చలి తీవ్రత తక్కువగానే ఉంటుందని భారత వాతావరణ కేంద్రం ప్రకటించింది. అక్టోబర్ నెలలో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్ర తలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకా శం ఉందని తెలిపిం ది. అక్టోబర్ నుంచి డిసెంబర్ సీజన్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ విడుదల చేసిన శీతాకాలం ఔట్‌లుక్‌లో పేర్కొంది.

**19 జిల్లాల్లో లోటు వర్షపాతం**

దేశవ్యాప్తంగా అక్టోబర్ నెలలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 18 శాతం లోటు వర్షపాతం నెలకొన్నట్లు వెల్లడించింది. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నెలకొన్నట్లు తెలిపింది. నల్గొండ-56, నిర్మల్-50, జోగులాంబ గద్వాల-45, మేడ్చల్ మల్కాజ్‌గిరి-41 అత్యధిక లోటు వర్షపాతం ఉన్న జిల్లాలుగా నమోదయ్యాయి. కామారెడ్డిం13, జగిత్యాలం12, మంచిర్యాలం9 జిల్లాల్లో సాధారణం కన్నా అత్యధిక వర్షపాతం నమోదైంది.

**ఏడు అల్పపీడనాలు**

తెలంగాణపై ప్రభావం చూపేలా ఏడు అల్పపీడనాలు ఏర్పడగా అందులో ఆరు వాయుగుండాలు, మూడు తీవ్ర వాయుగుండాలుగా మారి ఈ వర్షపాతానికి కారణమయ్యాయి. జూన్ మాసంలో అల్పపీడనాలు ఏర్పడకపోవడంతో లోటు వర్షపాతానికి దారి తీసినట్లు వాతావరణ శాఖ వివరించింది.

**వర్షపాతం, సాగు విస్తీర్ణాన్ని పరిగణలోకి**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో పరిస్థితులు, మద్దతు ధరలపై విస్తృతంగా చర్చించారు. వర్షాభావ పరిస్థితులపై రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, కరవు మండలాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. కరవు పరిస్థితులను గుర్తించేందుకు వర్షపాతం, సాగు విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. నేల తేమ, రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజలాల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్న ఆయన, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టాలన్నారు. మద్దతు ధర ప్రకటించడం, పెంచడంతో కేంద్ర ప్రభుత్వ బాధ్యత తీరిపోదని, మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్రం బాధ్యతేనని స్పష్టం చేశారు.

# హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి శివుడు, శ్రీరాముడిని వేరు చేసి మాట్లాడుతున్నారని, అలాంటి మాటలు మాట్లాడాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. దిల్లీలో కిషన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుంది**

హామీల గురించి అడిగితే కొత్త వివాదాలు తెరపైకి తెస్తున్నారని, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ మెప్పుకోసమే రేవంత్ రెడ్డి అలా మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదని, హామీలు అమలు చేసి మంచి పాలన అందిస్తేనే ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకి వస్తుందని హితవు పలికారు. మతం, కులం, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటేనని, రాజకీయ అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుందని దుయ్యబట్టారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఇలాగే మాట్లాడి ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని కిషన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకే ఉంది. ప్రజలను ప్రాంతాల వారీగా విభజించి వైషమ్యాలు సృష్టించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి మాట్లాడారు. హిందువులు, జైనులు, సిక్కులు అన్ని మతాల వారు శివుడిని కొలుస్తారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కులాలు, మతాలు, భాష పేరుతో, ఉత్తర, దక్షిణం వేరు అంటూ కాంగ్రెస్ విభేదాలు సృష్టిస్తోంది. రాహుల్ గాంధీ ఇదే తరహాలో పార్లమెంట్?లో గతంలో వ్యాఖ్యలు చేశారు. ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా? హిందువులంటే మీకెందుకు చులకన? సోనియాగాంధీ కుటుంబానికి బానిస అని రేవంత్‌రెడ్డి చెప్పుకుంటున్నారు" - కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు.

# సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. హైదరాబాద్ జగ్జీవన్?రామ్ భవన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్?కు సంబంధించిన అంశాలను సుదర్శన్ రెడ్డి వివరించారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

**65 లక్షల మంది సమాధానం ఇచ్చారు**

సర్? నోటీసులు అందిన వారి వద్దకే బీఎల్‌వోలు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. నోటీసులు అందిన కుటుంబసభ్యులు అందరూ ఉండాల్సిన అవసరంలేదని, ఒకరు వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈసీ ఈ మార్పులు చేసిందని చెప్పారు. మూడు లక్షల మందికి సంబంధించిన నోటీసులకు సమాధానాలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. నోటీసులకు 65 లక్షల మంది సమాధానం ఇచ్చినట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఇంకా 54లక్షల మందిని తుది జాబితాలోకి తీసుకున్నామని నవంబర్ 5వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.

**ఖైరతాబాబాద్‌లో 20 శాతం మాత్రమే**

బీఎల్‌వోలు ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీలకు చెందినవారు కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశంలేదని ఆయన తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మంది ఓటర్లకు నోటీసులు వచ్చామని ఇప్పటి వరకు 20శాతం మంది నుంచి మాత్రమే సమాధానాలు వచ్చాయని వివరించారు.

'సర్?'లో నోటీసులకు సమాధానం - 48,88,076 మంది తుది జాబితాకు అర్హులే

# సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు

అమెరికాలో తాను ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బులతో 2006లోనే ఒక హోటల్ పెట్టినట్లు బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నాడు ఒక హోటల్ పెడితే, ఇప్పుడు మూడు హోటళ్లు అయ్యాయని వివరించారు. తాను రాజకీయాల్లో లేకపోయింటే వాటిని పది హోటళ్లు చేసేవాడినని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తన అఫిడవిట్‌లో పెట్టిన సమాచారాన్నే సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల సభలో చెప్పారన్నారు. తన హోటళ్లకు సీఎం నిన్న ఫ్రీ పబ్లిసిటీ ఇచ్చారని అన్నారు. తెలంగాణ భవన్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తన బండారం బయటపెడతానని, శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలు నిన్న సిరిసిల్లకు వెళ్లారని కేటీఆర్ చెప్పారు. అంతమంది పోలీసులు ఎందుకు అరెస్టులు ఎందుకు? అని ప్రశ్నించారు. సీఎం సభలో పోలీసులు తప్ప ఎవరూ లేరని విమర్శించారు. అమెరికాలో ఎవరి పనులు వారే చేసుకుంటారన్న ఆయన, అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగితే తప్పా? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కాపీ కొట్టి డిగ్రీ పాసయ్యారని ఎద్దేవా చేసిన కేటీఆర్ సీఎం ఒక్క భాషలో తిడితే తాను నాలుగు భాషల్లో తిడతానన్నారు. రేవంత్‌రెడ్డి గోకినా గోకకపోయినా తాను మాత్రం గోకుతూనే ఉంటానని చెప్పారు. రేవంత్‌రెడ్డి టీడీపీని మటాష్ చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని మరో 20, 30 ఏళ్ల వరకు అధికారంలోకి రాకుండా చేస్తున్నారని చెప్పారురేవంత్‌రెడ్డి 8 ఏళ్లు డిగ్రీ చదివారు. కేసీఆర్ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, కేంద్రమంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారని, తన తాతకు వందల ఎకరాలు ఉండేవని కేటీఆర్ పునరుద్ఘాటించారు. కేసీఆర్ చదివిస్తే చదువుకున్నానని, రేవంత్‌రెడ్డికి మాత్రం చదువు రాలేదన్నారు. అందరూ డిగ్రీ మూడేళ్లు చదివితే రేవంత్‌రెడ్డి మాత్రం 8 ఏళ్లు చదివారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాదిరి ప్రజలపై పడి దోచుకోలేదన్న కేటీఆర్? తాను సంపాదించుకున్న డబ్బుతో వ్యాపారం చేశానన్నారు. అలా చేయడం తప్పా? అని ప్రశ్నించారు.

# చరిత్రకు జీవం

హైదరాబాద్ నగరం అంటే కేవలం కాంక్రీట్ జంగిల్ కాదు, అడుగడుగునా చారిత్రక వైభవానికి, సాంస్కృతిక వారసత్వానికి నిలువుటద్దం. ముఖ్యంగా పాతబస్తీ గల్లీల్లో తిరిగితే శతాబ్దాల నాటి కథలు మనల్ని పలకరిస్తాయి. అలాంటి ఓ అద్భుతమైన చారిత్రక కట్టడానికి ఇప్పుడు పునరుజ్జీవం లభిస్తోంది. శివరాంపల్లిలోని 356 ఏళ్ల నాటి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ఇటీవలే పునరుద్ధరించి నగరానికి ఓ మణిహారంగా అందించిన 'హైడ్రా', ఇప్పుడు అదే చెరువు కింద ఉన్న ఓ పురాతన ఊట బావికి ప్రాణం పోస్తోంది. నిజాం నవాబులు సైతం ఔషధ గుణాలున్నాయని భావించి ఈ బావి నీరు తాగినట్టు చరిత్ర చెబుతోంది. అంతటి విశిష్టత కలిగిన ఈ బావి, కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా దీని పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది.

**సీఎం ఆదేశాలతో వేగంగా అడుగులు**

గత మార్చి 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ సమయంలోనే చెరువుకు ఆనుకుని ఉన్న ఈ చారిత్రక బావి ప్రాముఖ్యతను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీని చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి, తక్షణమే బావిని పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. చెరువు అభివృద్ధి పనులను విజయవంతంగా పర్యవేక్షించిన 'విమోస్ టెక్నోక్రాట్స్' సంస్థకే ఈ బావి పునర్నిర్మాణ బాధ్యతలను కూడా అప్పగించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతుండగా, మరో రెండు, మూడు నెలల్లో ఈ బావి పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది.

**ఘనమైన చరిత్ర.. మరుగునపడిన వైభవం**

ఒకప్పుడు వంద ఎకరాల్లో విస్తరించిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, కాలక్రమేణా కబ్జాలకు గురై కేవలం 4 ఎకరాలకు పరిమితమైంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా, హెచ్‌ఎండీఏ లెక్కల ప్రకారం 17 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విడిపించి చెరువుకు జీవం పోసింది. ఈ చెరువు కింద 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ఘనమైన చరిత్ర ఉంది. మూడవ నిజాం సికందర్ జా పాలనలో (సుమారు 1770) ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్-ఉద్-దౌలా పేరు మీదుగా ఈ చెరువును నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. చెరువు పరిసరాల్లోని ఔషధ మొక్కల వేర్ల నుంచి ప్రవహించే నీరు, సహజ సిద్ధంగా వడపోతకు గురై ఈ బావిలోకి చేరేదని, అందువల్ల ఈ నీటికి అద్భుతమైన ఔషధ గుణాలుండేవని చరిత్రకారులు చెబుతారు. ఈ స్వచ్ఛమైన నీటిని నిజాం పాలకులు తాగేవారని, ఎడ్ల బండ్లపై సుదూర ప్రాంతాలకు, చివరకు లండన్‌కు కూడా తరలించినట్లు కథలు ప్రచారంలో ఉన్నాయి. కానీ కాలక్రమేణా ఈ బావి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టితో నిండిపోయి తన నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయింది.

**వారసత్వ సంపద పరిరక్షణే లక్ష్యం**

హైడ్రా ఈ బావి పునరుద్ధరణను కేవలం ఒక కట్టడాన్ని బాగుచేయడంగా కాకుండా వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాల సమన్వయంగా భావిస్తోంది. నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక సంపదను తిరిగి ప్రజలకు అందించి, భవిష్యత్ తరాలకు నగర జల నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని హైడ్రా అధికారులు తెలిపారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, దాని కింద ఉన్న ఔషధ గుణాల బావి.. ఇవి హైదరాబాద్‌లోని ప్రకృతి ఆధారిత వైద్య విధానాలకు, నీటి సంరక్షణ జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యాలు. ఈ పునరుద్ధరణతో ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నం జరుగుతోంది.

# ఘనంగా పర్వతం వెంకటరమణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

**తెలంగాణ పత్రికా వలిగొండ మండలం అక్టోబర్ 1**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో పర్వతం వెంకటరమణ సిహెచ్ఓ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు, వైద్యులు, ఆశా కార్యకర్తలు, వివిధ విభాగాల సిబ్బంది హాజరయ్యారు. పర్వతం వెంకటరమణ 1996లో గరిడేపల్లి సెంటర్‌లో పిహెచ్ఓగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 31 సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య ఆరోగ్య శాఖలో సేవలందించిన ఆయన 2026లో నల్లగొండ జిల్లా నాంపల్లి పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ సెంటర్‌లో సీహెచ్ఓగా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, సహచర ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించారు. పర్వతం శరత్ చంద్ర, చందన, శ్రీకర్, భావనతో పాటు కుటుంబ సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు. పదవీ విరమణ సందర్భంగా పర్వతం వెంకటరమణను శాలువాతో సత్కరించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ



31 సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ప్రతి ఉద్యోగి నిబద్ధతతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే ప్రజల అభిమానం పొందడంతో పాటు ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని సూచించారు. పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై తనను అభినందించిన అధికారులు, వైద్యులు, ఆశా కార్యకర్తలు, బంధుమిత్రులు, స్నేహితులు, అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బోగస్ ఓట్ల తొలగింపు పేరుతో ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు



**-జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి సయ్యద్ హైదర్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)**

నిర్మల్: బోగస్ ఓట్లు,డూప్లికేట్ ఓట్ల తొలగింపును ఆమ్ ఆద్మీ పార్టీ సమర్థిస్తుందని, అయితే ఆ పేరుతో ఒక వర్గానికి చెందిన ఓటర్లను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై ఫిర్యాదులు చేసినప్పటికీ కొందరి పేర్లను తిరిగి చేర్చలేదనే ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరికొందరిని చనిపోయిన వారిగా, ఇంకొందరిని ఆ ప్రాంతం వదిలి వెళ్లిపోయినవారిగా చూపించి ఓటు హక్కును తొలగించడంపై ప్రజల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని, దాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘమే వివాదాలకు తావిచ్చే విధంగా వ్యవహరించడం ఆందోళనకరమని అన్నారు. ఈ పరిణామాలకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తోందని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో యువత, పౌర సమాజ కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా ఐక్యమై ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని సయ్యద్ హైదర్ పిలుపునిచ్చారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# బూడిదిగడ్డ పట్టణ ప్రకృతి వనం స్థలంపై సమగ్ర విచారణకు డిమాండ్







**-ప్రజా ప్రయోజనాల కోసం స్థలాన్ని పరిరక్షించాలి..**

**-రికార్డులను పరిశీలించాలని బూడిదిగడ్డ పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి**

**కొత్తగూడెం: అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక క్రైమ్ రిపోర్టర్ కురిమెల్ల శంకర్**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని బూడిదిగడ్డలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న పట్టణ ప్రకృతి వనం స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం పరిరక్షించాలని బూడిదిగడ్డ పరిరక్షణ కమిటీ కోరింది. డివిజన్ నంబర్లు 10, 11, 49 పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘసంస్కర్తలు, యువత, మహిళలు కలిసి ప్రజా స్థల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

**ప్రజలకు ఉపయోగకరమైన స్థలం**

బూడిదిగడ్డలోని పట్టణ ప్రకృతి వనం స్థలం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ప్రాంతంగా ఉందని కమిటీ పేర్కొంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తగూడెం ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ దామోదర్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు రూ.80 లక్షలతో కమ్యూనిటీ హాల్ మంజూరై ప్రారంభమైందని తెలిపింది. ప్రజా అవసరాల కోసం అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాంతాన్ని భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

**రికార్డులపై స్పష్టత అవసరం**

స్థలానికి సంబంధించిన కొన్ని పత్రాలు, ఇంటి నంబర్లు, నిర్మాణాలకు సంబంధించిన వివరాలపై స్థానికంగా సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పరిరక్షణ కమిటీ తెలిపింది. కొన్ని రికార్డుల్లో ఉన్న వివరాలు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశంపై స్పష్టత అవసరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎవరిపైనా ముందస్తుగా ఆరోపణలు లేదా నిర్ణయాలు చేయకుండా, సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ తదితర అధికారిక రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కమిటీ కోరింది. స్థలానికి సంబంధించిన పత్రాలు, ఇంటి నంబర్లు, నిర్మాణాల వివరాలు, అనుమతులు తదితర అంశాలను సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేసింది.

**చట్టపరమైన ప్రక్రియలో పరిష్కారం**

ప్రజా స్థలానికి సంబంధించి ఎవరికైనా హక్కులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని చట్టపరమైన ప్రక్రియ ద్వారా పరిష్కరించుకోవాల్సి ఉంటుందని కమిటీ పేర్కొంది. వివాదాస్పద అంశాలు ఉంటే సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి, రికార్డుల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రజలకు సంబంధించిన స్థలం అనధికార వినియోగానికి లేదా ఆక్రమణలకు గురికాకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యతని కమిటీ పేర్కొంది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్థల పరిరక్షణకు అవసరమైన అన్ని చట్టపరమైన మార్గాలను అనుసరిస్తామని తెలిపింది.

**ప్రజల భాగస్వామ్యం అవసరం**

బూడిదిగడ్డ పట్టణ ప్రకృతి వనం స్థల పరిరక్షణ అంశంలో డివిజన్ నంబర్లు 10, 11, 49 పరిధిలోని పెద్దలు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, సంఘసంస్కర్తలు, యువత, మహిళలు నిర్మాణాత్మకంగా స్పందించాలని కమిటీ కోరింది. ప్రజా ఆస్తుల పరిరక్షణకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుత పరిస్థితులపై అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా పట్టణ ప్రకృతి వనం స్థలాన్ని సంరక్షించాలని బూడిదిగడ్డ పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది. బూడిదిగడ్డ పరిరక్షణ కమిటీ, కొత్తగూడెం కార్పొరేషన్

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)**

బాసర మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలు, పెండింగ్ పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గ్రామపంచాయతీ, వీఓ,అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక**

ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం బెక్కర గ్రామం దార ఎల్లమ్మ గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయాన్ని గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ధారా వెంకటయ్య గోరటి ఉషన్న ప్రభాకర్ రెడ్డి నాగమ్మ నిరంజన్ చిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 5000 రూ ఆర్థిక సాయం అందజేత

**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక**



రాచూర్ గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మృతుడు వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి తమ పగడ సంభూతి తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి 5000 రూపాయలు మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ 2000 రూపాయలు మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య 2000 రూపాయలు నాయకులు తాజుద్దీన్ 1000 వెయ్యి రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రాధా కిషన్ గుత్తి జంగయ్య రాజు వార్డు సభ్యులు రమేష్ ముదిరాజ్ రామ అర్జున్ గ్రామస్తులు వెంకటేష్ కృష్ణయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోనున్న సాయివినీల



**తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 1**

దమ్మపేట: మల్కారం గ్రామానికి చెందిన లక్కదాసు పల్లయ్య, పద్మావతి దంపతుల కుమార్తె సాయి వినీల ఎం.డి. జనరల్ మెడిసిన్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకునేందుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్నూరు కాపు సంఘం నాయకులు, గ్రామ పెద్దలు సాయి వినీలను, ఆమె కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సాయి వినీల విద్యా రంగంలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్‌కు ఎంపిక కావడం మల్కారం గ్రామానికే కాకుండా దమ్మపేట మండలానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, మున్నూరు కాపు సంఘం నాయకులు చిన్నశెట్టి సత్యనారాయణ, వనమాల సూరిబాబు, చిన్నశెట్టి గోపి, మధు, మల్కారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాముల ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు తండా బిడ్డకు అరుదైన పదోన్నతి

**-ఔషధాల విభాగం డైరెక్టర్‌గా జి. రాంధన్...**

**-హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన నాయకులు...**

**పాలకుర్తి /తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య**



మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం తూర్పు తండాకు చెందిన జి. రాంధన్ తెలంగాణ రాష్ట్ర ఔషధాల విభాగం డైరెక్టర్‌గా పదోన్నతి పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సంయుక్త సంచాలకుడిగా పనిచేసిన రాంధన్ తాజాగా డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గ్రామీణ గిరిజన ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి కీలక బాధ్యతలు చేపట్టిన రాంధన్‌ను తొర్రూరుకు చెందిన గిరిజన నాయకుడు జాటోత్ సురేష్ నాయక్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాంధన్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు...

## నేడు కిసాన్ ఫ్యాషన్ మాల్ పునఃప్రారంభం

-నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా




కామారెడ్డి, అక్టోబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆధునిక హంగులతో పునరుద్ధరించిన కిసాన్ ఫ్యాషన్ మాల్ శుక్రవారం పునఃప్రారంభం కానుంది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ఫ్యాషన్ మాల్‌ను ప్రారంభించనున్నారు జిల్లా కేంద్రంగా కామారెడ్డి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు కూడా విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను ఆధునిక వసతులు, అధునాతన వస్త్రాల విభాగాలతో పునరుద్ధరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడిన అనంతరం వివిధ మండలాల నుంచి ప్రజల రాకపోకలు పెరిగాయి. జిల్లా కేంద్రంలో ప్రధాన వాణిజ్య సంస్థలు అందుబాటులోకి రావడంతో కొనుగోళ్ల కోసం చుట్టుపక్కల మండలాల ప్రజలు కామారెడ్డికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో కిసాన్ ఫ్యాషన్ మాల్ పునఃప్రారంభం కావడం పట్టణ వాణిజ్య రంగానికి మరింత ఊతమివ్వనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. అధునాతన వస్త్రాలు, ఆధునిక షాపింగ్ వసతులతో కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. పునఃప్రారంభ కార్యక్రమానికి ప్రజలు, వ్యాపారవర్గాలు, స్థానికులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## నిర్మల్‌లో ఘనంగా ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు గారు హాజరై షాపింగ్ మాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యజమానులు శ్రీహరి రావు గారిని ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. నూతనంగా ప్రారంభమైన షాపింగ్ మాల్ ప్రజలకు అన్ని రకాల షాపింగ్ అవసరాలను ఒకే చోట అందించాలని, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ యాజమాన్యం, సిబ్బంది, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :



(తెలంగాణ పత్రిక) అక్టోబర్, 1

శాయంపేట మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన 39 మంది లబ్ధిదారులకు 39,04,524 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసినప్పటికీ, ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తోందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసీలను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం , రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి,అధికారులు, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు,సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బిబిపేటలో వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవ



కామారెడ్డి ,అక్టోబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లావాసవి క్లబ్ బిబిపేట మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 1995 నుండి 2025 వరకు క్లబ్బు అధ్యక్షులుగా వ్యవహరించిన అందరికీ వాసవి క్లబ్ బిబిపేట అధ్యక్షుడు మురికి శ్రీనివాస్ కార్యదర్శి రెడ్డిశెట్టి శ్రీనివాస్ కోశాధికారి జోర్రిగల శ్రీనివాస్ శాలువాలతో సన్మానం చేశారు కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వాసవి సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జుక్కల్ ఆర్సీ / (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 01

నిజాంసాగర్ మండల కేంద్రంతో పాటు మంగ్లూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని



ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజాపండరి, సర్పంచులు, ఉపసర్పంచులు, స్థానిక



ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రతి 3 నెలలకు ఒక్కసారి రక్తదానం చేయవచ్చు






-జగిత్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల, అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక):

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల డిస్ట్రిక్ట్ మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాలలోని శివ గాయత్రి వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జగిత్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు ఇనుగుర్తి రాజశేఖర్ దంత వైద్యులు చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ వద్లూరి శ్రవణ్ కుమార్ కంటి వైద్యులు రఘురాం పాల్గొని వృద్ధులకు రక్త షుగర్ పరీక్షలు ఈసీజీ కంటి చూపు చెవి ముక్కు గొంతు సమస్యలకు పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వారికి రోజు వారిగా ఉపయోగ పడే నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి సుజాత ఉప వైద్యాధికారి శ్రీనివాస్ వైస్ చైర్మన్ భీమానాతిని ఉమా స్టేట్ ఎగ్జిటివ్ కమిటీ మెంబర్ సిరిసిల్ల శ్రీనివాస్ రెడ్ క్రాస్ సోసైటీ కమిటీ మెంబర్స్ చిత్తారి మధుకర్ సిరిపురం శ్రీనివాస్ గుండ సురేష్ శివ గాయత్రి వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా జగిత్యాల సివిల్ హాస్పిటల్ లోని బ్లడ్ బ్యాంకులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు.

## ఇప్పగూడెం గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

వెంకటాపురం. (నూగురు) అక్టోబర్ 01 తెలంగాణ పత్రిక

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రామచంద్రాపురం పంచాయతీలోని ఇప్పగూడెం గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు ఆదేశాల మేరకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదిర పి.హెచ్.సి డాక్టర్ పవన్ హెచ్.ఈ.ఒ కోటిరెడ్డి సర్పంచ్ సుశీల, ఉప సర్పంచ్ శంకర్, ఆశ వర్కర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ పవన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. మారుమూల



ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. మెడికల్ కిట్ లో ఉన్న టాబ్లెట్స్ గురించి డాక్టర్ వివరించటం జరిగింది. 90 కుటుంబాలకు మెడికల్ కిట్స్ పంపిణీ చేయటం జరిగింది.



ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ ఉషా, ఇందిరా, పద్మ, ప్రశాంత్, నరేశ్, సుజల గ్రామస్థులు పాల్గొన్నారు

## షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి లంబాడాలను తొలగించుటకు ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలి

-1/70 చట్టాన్ని పరిరక్షించాలి

-తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య పిలుపు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)



గుడిహత్నూర్: గురువారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని ఆదివాసి విజ్ఞాన కేంద్రంలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి అధ్యక్షతన అక్టోబర్ 14న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఆదివాసి ఆత్మ ఘోష మహా ధర్నా విషయమై జరిగిన ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని చలో హైదరాబాద్ కరపత్రాలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ...

“తెలంగాణలో ఆదివాసి జాతి ఉనికికే ప్రమాదం వచ్చింది. 200 ఏళ్ల బ్రిటిష్ వారితో పోరాడి 1874లో ఏజెన్సీని, 1917లో భూమిపై హక్కును, 1950లో 5వ షెడ్యూల్ ను సాధించుకున్నాం. మా రక్షణ కోసం 1/59, 1/70 చట్టాలు వచ్చాయి. కానీ 1976లో లంబాడాలను ఎస్టి జాబితాలో కలపడం మాకు శాపంగా మారింది. అప్పటి నుండి ఏజెన్సీలో ఆదివాసులు 65% భూములు, 29 శాఖల్లో 90% ఉద్యోగాలు కోల్పోయారు. ఇప్పుడు 1/70 చట్టాన్ని కూడా సుప్రీంకోర్టులో 1700 మంది గిరిజనేతరులు సవాల్ చేసి మమ్మల్ని ఏజెన్సీ నుండి తరిమేసే కుట్ర చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే కౌంటర్ పిటిషన్ వేయాలి. ఏజెన్సీలో 100% ఉద్యోగాలు ఆదివాసులకే ఇవ్వాలి, 8 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి,ఎస్టి జాబితా నుండి లంబాడాలను తొలగించడానికి ప్రత్యేక కమీషన్ వేయాలి. ఈ డిమాండ్స్ తో అక్టోబర్ 14న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను ఉమ్మడి ఆదిలాబాద్ నుండి ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం వరకు ఉన్న ప్రతి ఆదివాసి బిడ్డ విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి, తుడుం దెబ్బ జాతీయ కార్యదర్శి పోడెం కృష్ణ ప్రసాద్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి రైతు సేన జిల్లా అధ్యక్షులు వేడ్మ చంపత్ రావు, ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు తోడషం భూమ పటేల్, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు మేస్రం మోహన్, ఆదివాసి నాయకులు ఉర్వేత రోహిత్ ఆదివాసి విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కోట్నక గణేష్, ఆదివాసి సేన నాయకులు మేస్రం మారు, నైతం సాయి , ఆదివాసి సేన, తుడుం దెబ్బ ,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

**-ఎస్‌బీఐలో ప్రత్యేక కోటాతో ప్రాధాన్యతగా సేవలు అందించాలని విజ్ఞప్తి**

**బొంరాస్‌పేట్ – తెలంగాణ పత్రిక:**



బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐలో దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని దివ్యాంగులు కోరుతున్నారు. బ్యాంకింగ్ సేవల కోసం వచ్చే దివ్యాంగులు సాధారణ క్యూలో ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని, వారి శారీరక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దివ్యాంగులు ఎక్కువసేపు నిలబడే పరిస్థితి లేకపోయినా సాధారణ క్యూలో తమ వంతు కోసం వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ఇతర ఖాతాదారులు తమ పనులు పూర్తి చేసుకుని వెళ్తుండగా, తాము మాత్రం ఇబ్బందులతో ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్ లేదా ప్రత్యేక కోటా ఏర్పాటు చేసి ప్రాధాన్యతతో సేవలు అందిస్తే తమకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు దివ్యాంగుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఒకవేళ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం సాధ్యం కాకపోతే, వారికి ప్రత్యేక కోటా ద్వారా త్వరగా బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దివ్యాంగులు సాధారణ క్యూలో ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు తగిన సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)**




గురువారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కరత్వాడ గ్రామపంచాయతీ లో సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు అధ్యక్షతన వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంపీడీఓ రమేష్ హాజరు అయ్యారు ఏకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీఓ మాట్లాడుతూ గతంలో పై స్థాయి అధికారులు ప్రణాళికలు వేసి నిధులు ఇస్తే వాటితో మనం పనులు చేసుకునే వాళ్ళం కానీ వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్రణాళిక (విజిపిపి)ద్వారా మనగ్రామానికి ఏం కావాలో నిర్ణయించుకునే పూర్తి హక్కు మనకే ఇవ్వబడింది మన గ్రామ వాస్తవ అవసరాలు ఏమిటీ మన దగ్గర ఉన్నా వనరులు ఏమిటీ అని మనమే గుర్తించి ఒక పక్క ప్రణాళికను తయారు చేసుకోవడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియచేసారు. ప్రజల భాగస్వామ్యంతో, సోషల్ మ్యాప్ మరియు రిసోర్స్ మ్యాప్‌ల ద్వారా గ్రామంలో ఉన్న వనరులు, లోటుపాట్లను గుర్తించి సుమారు 375 రకాల పనులను ఈ ప్రణాళికలో చేర్చుకునే అవకాశం మనకు ఉంది.

**ఈ అవగాహన సదస్సు ద్వారా మనం ముఖ్యంగా కొన్ని కీలక రంగాలపై దృష్టి పెట్టాలి:**

మౌలిక వసతులు: మన గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు అదనపు గదులు, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్ల నిర్మాణం మరియు మరమ్మతులు. నీటి భద్రత – పర్యావరణం: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవడం, ఇంకుడు గుంతల నిర్మాణం, మురుగునీటి కాలువలు మరియు వాతావరణ మార్పులను తట్టుకునే పనులు చేపట్టడం. ఈ నూతన చట్టం ద్వారా ఉపాధి హామీ దినాలను 100 నుండి 125 రోజులకు పెంచడం జరిగింది. కూలీలందరికీ పనులు కల్పించడంతో పాటు కూలీల సంఖ్య పెంచుకోవాలని తెలియచేసారు మహిళలు – రైతుల అభివృద్ధి: మహిళల ఆర్థికాభివృద్ధికి, రైతులకు అవసరమైన కమ్యూనిటీ హాళ్లు, ఏర్పాటుకు ఈ ప్లాన్ ద్వారా ప్రాధాన్యత ఇవ్వాలి. మరియు కేవలం అధికారులు మాత్రమే ఈ ప్రణాళికను తయారు చేయలేరు. మన గ్రామంలోని ప్రతి ఒక్కరూ మహిళలు, యువకులు, రైతులు, కార్మికులు అంతా కలిసి గ్రామసభలో పాల్గొని మన అవసరాలను నిర్భయంగా చెప్పాలి. ఈ వీజీపీపీ అనేది మన గ్రామ భవిష్యత్తుకు ఒక దిక్సూచి లాంటిది. మనమందరం బాధ్యతగా భాగస్వాములై, పారదర్శకమైన ప్రణాళికను రూపొందించి, మన గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన, అభివృద్ధి చెందిన వికసిత్ గ్రామ పంచాయతీగా మార్చుకోవాలని తెలియచేశారు ఈకార్యక్రమంలో ఏపీవో జగ్దేరావు ఈసీ మధు పంచాయతీ కార్యదర్శి సమ్రిన్ సుల్తానా టి ఏ చంద్రశేఖర్ ఎఫ్ ఏ మండాడి రాము మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్సులు టి ఏ లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# కోటగిరిలో వరి ధ్యానం కొనుకోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్

**-ఐకేపీ వారి ఆధ్వర్యంలో**

**కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 1.**



కోటగిరి మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయ ఆవరణలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ గంగాధర్ తో పాటు స్థానిక సర్పంచ్ మధు ఏఎంసి చైర్మన్ హనుమంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ....ప్రభుత్వ కనీస మద్దతు ధరతో “ఏ”గ్రేడ్ రకం వడ్లను 2461, “బి”గ్రేడ్ రకం వడ్లను 2441ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 రకాల సన్న వడ్లకు క్వింటాలకు రూ. 500 బోనస్ అందిస్తోందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సేవలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్, ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్ హుస్సేన్, పీఏసీఎస్ కోటగిరి చైర్మన్ కూచి సిద్దూ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్డెడి శంకర్, వార్డు సభ్యులు పత్తి అబ్బయ్య, నాయకులు గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు స్రవంతి, కార్యదర్శి అనిత, కోశాధికారి సవిత, ఉపాధ్యక్షురాలు సుమలత, సీసీలు రమేష్ సాయిబాబు, సిబ్బంది రాజు, వీవోలు రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు కొండంత అండగా సుంకి రెడ్డి రాఘవేంద్ర రెడ్డి గారి జాబ్ డ్రైవ్ కార్యక్రమం

**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక**



ఈరోజు తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో జరిగిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా వెల్దండ మండలం నుండి ఇద్దరు ఆమనగల్ మండలం నుండి 11 మంది మాడుగుల మండలం నుంచి ఐదుగురు తలకొండపల్లి మండలం నుంచి ఇద్దరు కడ్తాల్ మండలం నుంచి ఒక్కరు మొత్తం21 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సహకారంతో నిరంతరం కొనసాగుతున్న జాబ్ డ్రైవ్ కార్యక్రమంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది అన్నారు ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు తన చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటు అందిస్తున్నారు యువత ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి లక్ష్య మ నీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి చంద్రశేఖర్ మరియు ఇంటర్వ్యూ కు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు

# రైతు వేదిక వద్ద శ్రమదానం చేసిన సర్పంచ్

**పాలకుర్తి, అక్టోబర్01(తెలంగాణ పత్రిక):**



గ్రామ పరిశుభ్రత, ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న“ఏక్ గంటా ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు రైతు వేదిక పరిసరాల్లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ గౌడ్ స్వయంగా పాల్గొని శ్రమదానం చేశారు. రైతు వేదిక పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, వ్యర్థాలను తొలగిస్తూ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. “పరిశుభ్రత అనేది ఒక్క గ్రామపంచాయతీ బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మన గ్రామం--మన బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా శ్రమదానం నిర్వహించారు.

# అక్రమ నిర్మాణంపై ఆర్డీవోకు ఫిర్యాదు

**-దరఖాస్తు చేసిన ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు**

**కొత్తగూడెం: అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక క్రైమ్ రిపోర్టర్ కురిమెల్ల శంకర్)**





చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్లు ఆరోపిస్తున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. విద్యానగర్ పంచాయతీ పరిధి లోని 3-1-236/4, 3-1-236/2 ఇంటి నంబర్లకు సంబంధించిన స్థలంలో నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆయన దరఖాస్తులో పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిబంధనలను అధికారులు పరిశీలించి, అక్రమంగా ఉన్నట్లు తేలితే నిర్మాణాన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థలాన్ని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పత్రాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కోరం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు.

# మంచిర్యాలలో దారుణ హత్య.. భార్య, కుమార్తెపై కేసు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)**

మంచిర్యాల: కుటుంబ కలహాలు హత్యకు దారితీశాయి. అశోక్ రోడ్డులో మోహన్ అనే వ్యక్తి హత్యకు గురైన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో మృతుడి భార్య జమున (39), ఆమె కుమార్తెను నిందితులుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ప్రమోద్ రావు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. మోహన్, జమున మధ్య కొంతకాలంగా మనస్పర్థలు ఉన్నాయి. ఈ నెల 28న రాత్రి మరోసారి ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో జమున తన కుమార్తెతో కలిసి రోకలితో మోహన్ తలపై బలంగా కొట్టినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలతో మోహన్ మృతి చెందినట్లు వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం బుధవారం వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కింగ్ ఫ్పు కరాటేలో రాణిస్తున్న రేగోడు మోడల్ స్కూల్ విద్యార్థినిలు

**రేగోడు’ తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 :**




మండల కేంద్రమైన రేగోడు మోడల్ పాఠశాల విద్యార్థినిలు కింగ్ ఫు కరాటే లో విద్యార్థులు రాణించడం ప్రశంస నియమని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ అన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రాష్ట్రస్థాయి బెల్ట్ ఎగ్జామ్ లో రేగోడు మోడల్ పాఠశాల విద్యార్థినిలు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి గ్రాండ్ మాస్టర్ పోచయ్య చేతుల మీదుగా బెల్టులను అందుకున్నారు, బెల్టును సాధించిన వారిలో తనుశ్రీ, శ్రీనిధి, చందన, సుదీక్ష, అనుశ్రీ, దుర్గా భవాని, మహేశ్వరి, మహిన్, వైష్ణవి, ఉన్నారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ, పిడి శోభారాణి, మాస్టర్ మురళి అభినందించారు.

## వైద్య విద్యకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక**



ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం లోని తర్నికల్ గ్రామానికి చెందిన సౌమ్య విద్య వైద్యలో గ్రామీణ ప్రాంతాలలో పుట్టి పెరిగి వైద్య విద్యలో సీటు సాధించడంతో సౌమ్యను అభినందించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అమ్మాయి సౌమ్య విద్యా ఖర్చులకోసం ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ వట్టెపు బాలయ్య మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు రుక్మిద్దీన్ అజిలాపూర్ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ దేవయ్య మాణికారావు వాటం రవి ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ లో చేరిన రాష్ట్ర నాయకుడు సయ్యద్ సాదిక్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 1**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర నాయకుడు సయ్యద్ సాదిక్ గురువారం రోజున 50 మంది తన అనుచరులతో తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షురాలు సుమలత శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత సమక్షంలో పార్టీలో చేరినారు వారిని పార్టీ అధ్యక్షురాలు కవిత పార్టీ కండువా కప్పి పార్టులోకి ఆహ్వానించారు గత 23 సంవత్సరల నుండి అప్పటి టిఆర్ఎస్ నేడు బిఆర్ఎస్ గా పిలవబడుతున్న పార్టీ లో పని చేసి బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా క్రియాశీలకంగా పనిచేసిన సాదిక్ పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ లో చేరినప్పటికి ఆ పార్టీలో క్రియాశీలకంగా లేకుండా టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపు మేరకు వారి తెలంగాణ రక్షణ సేన తీర్థం పూచ్చుకున్నరు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కూర సురేష్ పటేల్ సుధాకర్ శర్మ అస్లం ఖాన్ సమీవుద్దీన్ మక్బుల్ ఖాన్ అరఫత్ సుశియాన్ రాజు విట్టల్ శంకర్ నారాయణ తదితరులు ఉన్నారు.

## ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు సిమెంటు అందించడం జరిగింది ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక**

వెల్దండ మండలంలోని బచ్చేపల్లి శీను తండ్రి బాలస్వామి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇంటి ఫినిషింగ్ కొరకు సిమెంటు ఇవ్వడం జరిగింది నీరు పేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం తన ట్రస్టు ద్వారా సిమెంటు ఇప్పించడం జరిగింది . ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు కానుల జోగయ్య మాజీ ఎంపీటీసీ చలి చీమల జ్యోతి నిరంజన్ బాచేపల్లి గోపాల్ కుమార్ ముదిరాజ్ పూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ దోహదం



**పాలకుర్తి అక్టోబర్01 (తెలంగాణ పత్రిక):**

పాలకుర్తి గ్రామంలో గురువారం రోజు గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పఠముపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఎల్-నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విబి-జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామ మ్యాప్ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమ్మగాని విజయ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. అనంతరం గ్రామంలోని కుంటలు, చెరువులు, వ్యవసాయ భూములు, ఇళ్లు తదితర వివరాలను మ్యాప్ ద్వారా రైతులకు వివరించారు. ఇప్పటికే ఊట కుంటలు ఏర్పాటు చేసుకున్న రైతుల అనుభవాలను తెలియజేస్తూ, కొత్తగా ఊట కుంటలు ఏర్పాటు చేసుకునే విధానం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేదవతి ఉప సర్పంచ్ గాదె పాక కిరణ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రోడ్ల శ్రీనివాస్ రెడ్డివార్డ్ మెంబర్స్ కత్తుల నరేష్ వీరమనేని హనుమంతరావు కామారపు సునీల్ సలేంద్ర రమాసోమాన్న నెమరుగంలో శ్రీనివాస్ రావు కమ్మగానిశ్రీకాంత్ వెలమకంటి స్వప్న సతీష్ టెక్నికల్ అసిస్టెంట్ ఎన్ కొమురయ్య ఫీల్డ్ అసిస్టెంట్ పద్ధతి కుమార్ గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంక్షేమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ





**తెలంగాణ పత్రిక అక్టోబర్ 1**

దమ్మపేట: భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు గురువారం పార్కలగండి ఆదివాసీ సంక్షేమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించి, బోధన తీరుపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులను ప్రథమ సమ్మేటివ్ పరీక్షలకు సంబంధించిన భౌతిక శాస్త్రం అంశాలపై ప్రశ్నలు అడిగి వారి అవగాహన స్థాయిని పరిశీలించారు. 8, 9వ తరగతుల విద్యార్థులకు వారధి కార్యక్రమం ద్వారా అందుతున్న బోధనపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్దీపనం--3 కార్యక్రమం అమలును పరిశీలించారు. వసతి గృహంలోని విద్యార్థుల వసతి గదులు, వంటశాల, నిల్వ గది తదితర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నీటి నిల్వ ట్యాంకును పరిశీలించారు. కంప్యూటర్ ప్రయోగశాలను పరిశీలించిన అనంతరం విద్యార్థులకు ప్రత్యేక సమయపట్టిక రూపొందించి కంప్యూటర్ పరిజ్ఞానంపై నిరంతరం సాధన చేయించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సురక్షిత తాగునీటి సరఫరాను నిర్ధారించాలని, నీటి నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, దమ్మపేట సహాయ గిరిజన సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటుచేసిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ను ఐశ్వర్య రాజేష్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో వర్తమాన సినీ తార ఐశ్వర్య రాజేష్ రావడంతో సందడి నెలకొంది. జిల్లా కేంద్రంలోని బస్ డిపో ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ను ఐశ్వర్య రాజేష్ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి,అనంతరం కట్ చేసి షాపింగ్ మాల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా సినీ తార ఐశ్వర్య రాజేష్ చేసిన సందడి తో జిల్లా కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది. ఐశ్వర్య



రాజేష్ ను తిలకించేందుకు నిర్మల్ జిల్లా కేంద్రం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చందన బ్రదర్స్ వారి ఏడవ మాల్ నిర్మల్ పట్టణంలో ప్రారంభం సందర్భంగా యజమాన్యం వారు కని విని



ఎరుగని ఆఫర్లను ప్రకటించారు. మొదటి రోజు షాపింగ్ చేయడానికి నిర్మల్ మరియు పరిసర ప్రాంతాలనుండి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎంపీడీఓ

**పాలకుర్తి,అక్టోబర్01 (తెలంగాణ పత్రిక):**

పాలకుర్తి మండలం తీగారు గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఎంపీడీఓ మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావం – నీటి సంరక్షణ చర్యలు: ఎల్ నినో సంవత్సరంలో ఎదురయ్యే పరిస్థితులు, తీవ్రతను వివరించిన ఎంపీడీఓ, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో భూగర్భ జలమట్టాలను పెంచేందుకు బోర్వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లు, ఫామ్ పాండ్స్ (పంటకుంటలు), ఊట కుంటలు, ఫిష్ పాండ్స్, ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్) వంటి పనులను అధికంగా గుర్తించి, వెంటనే గ్రామసభ తీర్మానాలు ఆమోదించాలని కోరారు. ఉపాధి హామీ – లేబర్ రిపోర్ట్ పెంపు: గ్రామంలో లేబర్ రిపోర్ట్ ఎంత మెరుగ్గా ఉంటే, గ్రామానికి లభించే మెటీరియల్ కాంపోనెంట్ ఫండ్స్ అంత ఎక్కువగా వస్తాయని స్పష్టం చేశారు. గ్రామంలో శాశ్వత ఆస్తుల కల్పన పెరగాలంటే కూలీల సంఖ్య, క్షేత్రస్థాయి హాజరు పెరగాలని, ఉపాధి హామీ పనులలో లేబర్ రిపోర్ట్ను తక్షణమే మెరుగుపరచాలని సూచించారు.వికసిత్



గ్రామీణ్ పంచాయత్ ప్లానింగ్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. ఊరి సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అవసరాలను పక్కాగా గుర్తించి, వీజీపీపీ ప్రణాళికను సమర్థవంతంగా సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ గ్రామసభలలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలపై తహసిల్దార్ కు వినతి

**ముధోల్:01అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

దీర్ఘకాలికంగా గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలత కు గురువారం ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్సలను అందిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నామన్నారు. వైద్య




సేవలో అందుబాటులో లేని గ్రామాల్లో ప్రజలకు ప్రథమ చికిత్సను అందించి తమ వంతు బాధ్యతగా సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2009 జారీ చేసిన జీవ ప్రకారం అర్హులైన ఆర్ఎంపి, పి ఎం పి ల వైద్యులకు శిక్షణ అందించి గుర్తింపు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఆర్.ఎం.పి, పిఎంపీల మండల అధ్యక్షులు జేబాజి నర్సిములు, ప్రధాన కార్యదర్శి భాస్కరోళ్ళ కృష్ణ తోపాట్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎన్ ఏ-స్పర్ష్ తో తక్షణ చెల్లింపులు

**-ఎంఈఓ లింగాల కుమార్ స్వామి..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1**

నిధుల ఆర్థిక నిర్వహణలో పారదర్శకతను పెంచడంతోపాటు, ఎప్పటికప్పుడు తక్షణ చెల్లింపుల నిర్వహణలో ఎస్ ఎన్ ఏ-స్పర్ష్ కీలక పాత్ర పోషిస్తుందని ఎంఈఓ లింగాల కుమారస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో SNA SPARSH (»»System శీట Payment And Reconciliation under State Head” అంటే “రాష్ట్ర బడ్జెట్ ఖాతా పద్దు కింద చెల్లింపులు మరియు నిధుల సరిపోలిక (సమన్వయం) విధానం”) విధానంలో పాఠశాలల వారీగా మంజూరైన నిధుల నిర్వహణ విధానంపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. SNA SPARSH విధానంలో పాఠశాలలకు అందుతున్న నిధులను నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా వినియోగించాలని తెలిపారు. పాఠశాల అవసరాలను గుర్తించి నిధులను సమర్థవంతంగా ఖర్చు చేయడంతో పాటు ప్రతి లావాదేవీకి సంబంధించిన బిల్లులు, ఓచర్లు, రికార్డులను క్రమపద్ధతిలో



నిర్వహించాలని సూచించారు. నిధుల వినియోగంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పాఠశాల అవసరాలకు అనుగుణంగా నిధులను సక్రమంగా వినియోగించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బిక్షపతి, రాకేష్, రాజేశ్వరరావు, సరిత, ఎమ్మార్పీ సిబ్బంది వేణు, చంద్రమౌళి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుగొమ్ము అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**నేరేడుగొమ్ము తెలంగాణ పత్రిక అక్టోబర్ 1:**

నేరేడుగొమ్ము మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల కేంద్రంలో వీబీగ్రామ్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, అలాగే ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టనున్న అండర్‌డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**పేదల సొంతింటి కల సాకారం:**

అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులైన గొర్ల ధనలక్ష్మి--ఆంజనేయులు, చిల్లా అనూష--ఆంజనేయులు, వరికుప్పల వెంకటమ్మ--కాశయ్య, వరికుప్పల మహేశ్వరి--వెంకన్న, హనుమంతు ఈదమ్మ--ఈదయ్య, నాగటి శారద--కృష్ణయ్యల కుటుంబాలతో కలిసి ఆయన గృహప్రవేశాలు చేయించారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ముఖ్య లక్ష్యమని, ప్రభుత్వం 2026--27 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.5,500 కోట్లు కేటాయించిందని తెలిపారు.

**నూతన అధ్యక్షులకు సన్మానం:**

మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నేరేడుగొమ్ము, పందిరిగుండుతండా, జోదుబావితండా, చర్లతండా గ్రామాలకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల వలస:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌కు చెందిన మాజీ వార్డు సభ్యుడు బొమ్మనోని లింగయ్య, సీనియర్ నాయకుడు బైకని సాలయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బాలు నాయక్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన నాయకులు మాట్లాడుతూ.. గత పదేళ్ల



బీఆర్ఎస్ పాలనలో తమ ప్రాంతానికి ఆశించిన అభివృద్ధి జరగలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఎమ్మెల్యే బాలు నాయక్ నాయకత్వంలో జరుగుతున్న ప్రగతిని చూసే పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

**రైతులకు న్యాయం చేస్తాం:**

నేరేడుగొమ్ము గ్రామ పరిధిలోని 630 సర్వే నంబర్ రైతుల భూసమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అర్హులైన నిజమైన రైతులకు పట్టాలు అందేలా చూస్తానని, అలాగే పెల్లిపాకుల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**అధికారులతో సమీక్షా సమావేశం:**

కార్యక్రమాల అనంతరం నేరేడుగొమ్ము మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వాంకునావత్ బిక్కు నాయక్, జిల్లా కార్యదర్శి లోకసాని కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్, కోతి యుగంధర్ రెడ్డి, వాంకునావత్ పాపా నాయక్, గిరి యాదయ్య గౌడ్, గడ్డం వెంకటయ్య, కొప్పుల సురేందర్ రెడ్డి, ఎలిజర్ల శ్రీను, నీలం ఆంజనేయులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**-జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అక్టోబర్ 9న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో మెగా జాబ్‌మేళా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఐడీఓసీలో జాబ్‌మేళా ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ రాజ్, డిఆర్డీఓ, సింగరేణి, జెన్కో తదితర శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాబ్‌మేళాలో 300కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, 20 వేల మంది నిరుద్యోగ యువతను సమీకరించి ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై జాబ్‌మేళాను ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. ఎంపీ కడియం కావ్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని వెల్లడించారు. జాబ్ మేళా నిర్వహణ సమాచారం



ప్రతి గ్రామానికి చేరాలని గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో నిరుద్యోగ యువతను గుర్తించి జాబ్‌మేళాకు వచ్చేలా చూడాలని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అక్టోబర్ 6 లోగా గ్రామాల వారీగా చదువుకున్న నిరుద్యోగ యువత వివరాలను సేకరించాలని స్పష్టం చేశారు. ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే నిరుద్యోగ యువతకు ఉచిత రవాణా సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జాబ్‌మేళా ప్రాంగణంలో మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. తక్కువ వ్యవధి ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు చేపడుతున్న జాబ్‌మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. గతంలో నిర్వహించిన, జాబ్‌మేళాలో 10 వేలకు పైగా యువత పాల్గొనగా, సుమారు 2,770 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు లభించాయని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈసారి కూడా సింగరేణి, జెన్కో యాజమాన్యాలు, టాస్క్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు మేళా ప్రాంగణంలోనే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామక పత్రాలు అందించనున్నట్లు వివరించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్హతలు ప్రామాణికంగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని సూచించారు. నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డిఆర్డీఓ బాలకృష్ణ, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, జెన్కో ఎస్ ఈ ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమరసతకు ప్రతీకగా భోసి గ్రామం.. పలువురికి ఘన సన్మానం

**తానూర్:01అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని భోసి గ్రామ శ్రీ వరసిద్ధి కర్ర వినాయక దేవాలయంలో 2026 నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ అప్పాల ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు, ఆర్మీ జవానులు, భజన మండళ్ల ప్రతినిధులు, గ్రామస్తులు సన్మానించారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులంతా ఐక్యంగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇందులు జిల్లా కన్వీనర్ డాక్టర్ శీను నాయక్, నిర్మల్ జిల్లా కన్వీనర్ ఆనం వార్ సాయినాథ్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ



కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సుజన్ రెడ్డి, ఆలయ చైర్మన్ ఉత్తంభలే రావు, ఉపసర్పంచ్ సల్ల లక్ష్మణ్, కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, యువకులు, వివిధ గ్రామాల భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నా.

**వినాయక ఆలయానికి రూ.51 వేల విరాళం**

శ్రీ వరసిద్ధి కర్ర వినాయక స్వామి దేవాలయంలో



నూతన హుండీ ఏర్పాటు కోసం కారగిరి ఎంకన్న కుమార్తె కారగిరి లక్ష్మి రూ.51 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఉత్తంభలే రావు, కమిటీ సభ్యులు, ఉపసర్పంచ్ సల్ల లక్ష్మణ్, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు లక్ష్మిని ఘనంగా సన్మానించి అభినందించారు

# 5 కోట్ల పెట్టుబడుల మోసం కేసులో వ్యక్తి అరెస్ట్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1**



జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.5 కోట్ల మేర పెట్టుబడుల మోసానికి సంబంధించిన కేసులో చల్లగల్‌కు చెందిన మానాల మారుతి (46)ను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం ఆస్పెక్ట్ ట్రేడర్ యాప్‌లో డబ్బులు పెట్టుబడి పెడితే రోజుకు 1 శాతం లాభం వస్తుందని, 100 రోజుల్లో పెట్టిన డబ్బు తిరిగి వస్తుందని, ఆ తర్వాత మరో 100 రోజుల్లో పెట్టుబడికి రెట్టింపు ఆదాయం వస్తుందని మారుతి నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతరులను యాప్‌లో చేర్పిస్తే అదనపు లాభాలు వస్తాయని చెప్పి ఫిర్యాదుదారుడు సహా పలువురి నుంచి సుమారు రూ.5 కోట్లు పెట్టుబడులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు చల్లగల్‌లోని మారుతి ఇంటి వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి "ఆస్పెక్ట్ ట్రేడర్ వెల్‌కమ్ ఆస్పెక్టర్" పేరుతో ఉన్న పత్రాలను స్వాధీనం చేసుకుని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపారు.

# ఉచిత శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ పోలీసు ఉద్యోగం సాధించాలి

**-జిల్లా ఎస్పీ జానకి షర్మిల**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)**

ఉచిత శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ పోలీసు ఉద్యోగం సాధించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో గల పోలీస్ ఫంక్షన్ హాల్ లో పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి నిరుద్యోగ యువకులు చేరారు. వీరందరికీ ఉచిత వసతి తో పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. దీనికి గాను అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందరూ పోలీసు ఉద్యోగాన్ని పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ చేసిన ఈ ప్రయత్నం హర్షణీయం అని, నిరుద్యోగులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, శిబిరంలో పాల్గొనే నిరుద్యోగ యువకులు చిత్తశుద్ధితో నేర్చుకొని పోలీసు ఉద్యోగాన్ని సాధించాలని అన్నారు.

## దమ్మపేట మండల తెలంగాణ గిరిజన ఉపాధ్యాయుల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

**తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 1**




దమ్మపేట మండలంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయుల సమాఖ్య మండల సమితి ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వి.రమేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో, రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారి సమక్షంలో దమ్మపేట మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు: కుసుసోతు వెంకటనారాయణ మండల అధ్యక్షులు: ఆంగోతు చెన్నారావు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 1**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ బిచ్చల రాజారాంరెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా వారి కుటుంబాన్ని మల్లారెడ్డిపేటలో గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు వారి వెంట బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య స్థానిక సర్పంచ్ మహేష్ యాదవ్ ఉపసర్పంచ్ మెతుకు బాబు తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్ మాజీ సర్పంచ్ ఎల్లయ్య మాజీ ఎంపిటిసి లు రాజేందర్ హన్మండ్లు నాయకులు సోమరావు సాగర్ మంద రవి, బండ దేవరాజు తదితరులు ఉన్నారు.

## దారా మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు

**తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 1**



దమ్మపేట: మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ అంతర్జాతీయ సమన్వయకర్త దారా మల్లికార్జు నరావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగిర్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వాసవి క్లబ్ ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై



దారా మల్లికార్జునరావుకు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దారా మల్లికార్జున రావు ప్రజా జీవితంలో చురుకుగా ఉంటూ సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వాసవి క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అభిమానులు, శ్రేయోభిలాషుల సందడి మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## మండల అధ్యక్షుడిని సన్మానించిన జిల్లా అధ్యక్షుడు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 1



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బుధవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం కోసం గంభీరావుపేట మండలం నుండి విశేషంగా జన సమీకరణ చేసి సభను విజయవంతం చేసినందుకు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ (డిసిసి) అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు ?ఈసందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు సభ నిర్వహణలో శ్రమించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈసందర్భంగా అభినందనలు తెలిపారు.

## 70వ ఎస్‌జీఎఫ్ అండర్

-19 జూనియర్ కళాశాలల బాల, బాలికల బాస్కెట్‌బాల్ ఎంపిక ట్రయల్స్ విజయవంతం








తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 1

కరీంనగర్: 70వ ఎస్‌జీఎఫ్ అండర్--19 జూనియర్ కళాశాలల బాల, బాలికల బాస్కెట్‌బాల్ టోర్నమెంట్--కమ్--సెలక్షన్ ట్రయల్స్ కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని తేజస్ జూనియర్ కాలేజ్ ౚ డిఫెన్స్ అకాడమీలో నిర్వహించారు. ఈ ఎంపిక ట్రయల్స్‌లో 200 మందికి పైగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. బాల, బాలికల విభాగాల్లో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీపడ్డారు. ఈ కార్యక్రమానికి డీఐఈఓ కరీంనగర్ ఎ. సత్యనారాయణ అంజనేయ, సీనియర్ సూపరింటెండెంట్ బల్బీర్ సింగ్, తేజస్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ సిహెచ్. సతీష్ రావు హాజరై క్రీడాకారులను అభినందించి ప్రోత్సహించారు. డీఐఈఓ కరీంనగర్ ఎ. సత్యనారాయణ అంజనేయ క్రీడాకారులను పరిచయం చేసుకొని, బాస్కెట్‌బాల్ క్రీడ ప్రాధాన్యతను వివరించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్ సూపరింటెండెంట్ బల్బీర్ సింగ్ మాట్లాడుతూ, బాస్కెట్‌బాల్‌లో వ్యక్తిగత ప్రతిభతో పాటు టీమ్‌వర్క్, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు. తేజస్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ సిహెచ్. సతీష్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రీడాకారులు తమ ప్రతిభను మరింత అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఎస్‌జీఎఫ్ అండర్--19 కార్యదర్శి ఎల్. బన్సీలాల్ మాట్లాడుతూ, బాస్కెట్‌బాల్‌లో క్రమశిక్షణ, ఫిట్‌నెస్, నిరంతర సాధన, టీమ్‌వర్క్ ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ ఎంపిక ట్రయల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌జీఎఫ్ అండర్--19 కార్యదర్శి ఎల్. బన్సీలాల్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు కృష్ణ ప్రసాద్, రాజశేఖర్, అశోక్, బానోతు రాజు, అజీమ్, శ్రీ విద్య, మహేందర్ నాయక్, సుజాత, అరుణ్ తేజ్, శ్రీరామ్, జీవన్, భార్గవ్, అనిల్, సీనియర్ బాస్కెట్‌బాల్ ప్లేయర్ సునీల్ తదితర పీఈటీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను కనబరిచి, క్రమశిక్షణతో సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎఫ్.ఎస్ సి ఎస్.రైతు సహకార సంఘం చైర్మన్,బిసి ఈ క్యాస్ట్ ముస్లింలకు ఇవ్వాలి

-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ తెలంగాణ ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)







నిర్మల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గాని ఎఫ్ఎస్సి ఎస్ చైర్మన్ గాని బిసి క్యాస్ట్ ముస్లింలకు ఇప్పటివరకు ఇవ్వలేదు , మొత్తం నామినేట్ పోస్టులు రెడ్డిలకు మున్నూరు కాపులకు రావులకు ఇవ్వడం జరిగింది కావున నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు వేద్మా బొజ్జు శాసనసభ సభ్యులు బీసీ (ఈ )ముస్లిం కులం వారికి సమాన న్యాయం సమాన వాటా ఇవ్వాలని తెలంగాణ ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు. ఇప్పుడు అన్ని కులాల వారీగా సమాన వాటా మాకు కూడా ఇవ్వాలని నిర్మల్ యువకులు, బీసీ (ఈ )క్యాస్ట్ ముస్లిం పెద్దలు డిమాండ్ చేయడం జరిగింది. నేను కూడా కాంగ్రెస్ పార్టీలో గత పది సంవత్సరాలుగా పార్టీ జెండా ఎత్తుకోవడం జరిగింది కానీ ఎటువంటి పోస్టు గాని ఇవ్వడం లేదు వట్టి చేతుల మీద జెండా మోప్పియ్యడానికి ఉపయోగించుకున్నారు చిన్న చిన్న పార్టీ పోస్టులు ఇచ్చారు గాని మాకు ఎటువంటి నామినేట్ పోస్టులు ఇవ్వలేదని షేక్ ముజాహిద్ ఆరోపించారు. మేము ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీలో కొన్ని డిమాండ్ చేసి రావడం జరిగింది అందులో కేల్లి మా యొక్క తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం వాళ్లకి ఇచ్చిన హామీలు డిమాండ్లు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల వారికి సమానమైన వాటా ఇవ్వాలని కోరారు.

## జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో వరస ఘటనలపై డి సి ఓ తు తు మంత్రంగా విచారణ








-ప్రిన్సిపాల్ చెప్పే ఏకపక్ష నివేదికను సమర్థిస్తున్న తీరు
-మీడియా ప్రతినిధులు ఆధారాలు చూపెట్టిన ౚ ప్రిన్సిపాల్ కి సపోర్ట్ చేస్తున్న వైనం
-ఘటనలపై ఆధారాలు అడిగితే, నేను మహిళా అధికారిని అని జర్నలిస్టులను బెదిరించిన డి సి ఓ
-జిల్లా కలెక్టర్ పర్మిషన్ ఉంటేనే, నా దగ్గరికి రావాలని భూకాయింపు
-పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించిన డిసిఓపై జిల్లా కలెక్టర్ స్పందించాలి

పాలకుర్తి/తోరూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య

తొర్రూరు పట్టణ కేంద్రంలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల వరుస ఘటనలతో అట్టుడుకుతుంది. ఈ ఘటనలపై విచారణకు వచ్చిన డిసిఒ తూతూ మంత్రంగా విచారణ చేపట్టి ప్రిన్సిపాల్ కి సపోర్ట్ చేసే విధంగా మాట్లాడి, అధికార దుర్వినియోగానికి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది. వాస్తవాలను డిసిఒ ముందు ఉంచిన మీడియా ప్రతినిధులపై నేను మహిళను అంటూ, బెదిరింపులకు గురి చేయడం హాట్ టాపిక్ గా మారింది. వరుసగా జరిగే ఘటనలకు గేట్ వాచ్మెన్ కారణమని, ప్రిన్సిపాల్ కాదని చెప్పడం, వెనుక ఆంతర్యం ఏంటని జిల్లా కలెక్టర్ డి సి ఓ పై విచారణ చేయాల్సి ఉంది. ఘటనకు గురైన విద్యార్థి తల్లిదండ్రుల నుండి గాని ఎలాంటి సమాచారాన్ని సేకరించకుండా, ప్రిన్సిపాల్ తయారుచేసిన తప్పుడు నివేదికలను సమర్థిస్తూ, మీడియాకు అనుమతి ఎవరిచ్చారు కలెక్టరిస్తేనే నన్ను కలవాలి అంటూ, తన ఇష్టానుసారమైన రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేయడం ఈ అధికారి బాధ్యత ఏ విధంగా ఉందో, అధికార యంత్రాంగం విచారణ చేపట్టాల్సి ఉంది. ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న వ్యక్తి పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను కూడా బెదిరిస్తూ, తన తప్పును దాచుకోవడం కోసం రాతపూర్వకంగా సంతకాలు చేసుకొని, మంచి వాడిలాగా చలామణి కావడం విశేషం. అదేవిధంగా గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో గణపతిని ఏర్పాటు చేసి పిల్లల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేసి జేబులు నింపుకున్నట్లు ఆరోపణలు కూడా ప్రిన్సిపాల్ మీద లేకపోలేదు. విద్యార్థులకు వేడి నీరును తయారు చేసే యంత్రాన్ని తీసుకురావడానికి పిల్లల తల్లిదండ్రుల నుంచి తను ఇష్టానుసారమైన, వసూళ్లకు పాల్పడి , తానేదో జేబుల నుండి డబ్బులు పెట్టుకున్నట్లు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ, దొంగే దొంగ అన్న చందంగా, ప్రిన్సిపాల్ వివరిస్తున్నారని ఇతనిపై ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా 2015 నుండి ఈ ప్రాంతంలో ప్రవేటు పాఠశాలను ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం కూడా కొనసాగిస్తూ, స్థానిక బలాన్ని పెంపొందించుకొని, పాఠశాల విద్యార్థులను కొంతమందిని, తన గుప్పిట్లో పెట్టుకొని ఉపాధ్యాయులను మనమంతా ఒక్కటి, ఎవరు ఒకరు నిజం చెప్పినా అందరూ నష్టపోతామని, ప్రబోధిస్తున్న ప్రబుద్ధుడు ప్రిన్సిపాల్ ఏ కావడం హాస్యస్పదంగా మారింది.

**వాచ్మెన్ బాధ్యులుగా చేస్తున్నారు ప్రిన్సిపాల్ బాధ్యతలు ఏంటి మీడియా ప్రశ్న**

వాచ్మెన్ పాఠశాలలో జరిగే వరుస ఘటనలకు, కారణమని ప్రిన్సిపాల్ చెప్పిన మాటలనే డిసిఒ చెప్పడం వెనుక, ఆంతర్యం ఏమిటని, ప్రశ్నగా మిగిలిపోయింది. డి సి ఓ తను మహిళలని మీడియా ప్రతినిధులను బెదిరించడం, ప్రిన్సిపాల్ ఏ కరెక్ట్ అని వాదించడం డిసిఓ ఏకపక్ష నిర్ణయాలు చేయడం, వెనుక అధికార యంత్రాంగం క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉంది. అదే కాకుండా జిల్లా కలెక్టర్ విచారణకు ప్రత్యేక కమిటీని ఏర్పరిచి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ వరుస ఘటనల వెనుక, బాధ్యులెవరు గుర్తించాల్సి ఉంది. ఈ అంశంపై డి సి ఓ తీరుపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే?

## మార్కెట్ యార్డు లేక.. దళారీలకే కాసుల పంట

-హామీలకే పరిమితమవుతున్న మార్కెట్ యార్డ్

ముధోల్:01అక్టోబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మార్కెట్ యార్డు లేకపోవడంతో దళారులకు కాసుల పంట మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. సోయా పంట చేతికొచ్చిన సమయంలో దాన్ని నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడం, సమీప మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు రవాణా భారం కావడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైతులు తమ పంటకు సరైన ధరను నిర్ణయించుకునే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హామీలకే పరిమితమవుతున్న మార్కెట్ యార్డ్**

ఆరుగాలం కష్టించిన రైతుల పంటను అమ్ముకునేందుకు మార్కెట్ యార్డ్ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మార్కెట్ యార్డ్ కోసం గతంలో నాయకులు స్థలాన్ని గుర్తించారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ జరగలేదని రైతులు పేర్కొంటు న్నారు.ఎన్నికలు వచ్చాయంటే మార్కెట్ యార్డ్ తోపాటు ఆయా సమస్యలపై నాయకులు హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారు. హామీలకే పరిమితమైగత కొన్నేళ్లుగా రైతులు ఆశగా ఎదురుచూస్తున్న మార్కెట్ యార్డ్ కలగానే మిగిలిపోవడంతో దళారి వ్యవస్థను ఆశ్రయిస్తున్నారు. మార్కెట్ యార్డ్ ఏర్పాటయితే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- దళారుల మాటే వేదం**

వ్యవసాయంలో ముధోల్ మండలం వాణిజ్య పంటలతోపాటు ఇతర పంటలను సాగు చేసేందుకు మంచి పేరు ఉంది. మార్కెట్ యార్డ్ లేకపోవడంతో దళారిల మాటే వేదంగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా భూసార కేంద్రాలు ఇష్ట రీతిలో దళారులు పంటలను కొనుగోలు చేస్తున్నారు. దళారి వ్యవస్థ కుమ్మక్కై ఒకే రేటుతో పంటను విక్రయించాల్సి వస్తుండటంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదని చెబుతున్నారు. పంటకు ధర నిర్ణయించే అధికారం రైతుకే ఉండేలా చర్యలు చేపట్టాలని, దళారులపై ఆధారపడాల్సిన పరిస్థితిని తక్షణమే తొలగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి స్థానికంగా మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడంతో పాటు, రైతుల నుంచి నేరుగా పంట కొనుగోలు చేసే వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసే దళారులపై నిఘా పెట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాలికల విద్యాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

-విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న గండ్ర...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1



జయశంకర్ భూ పలపెల్లి నియోజకవర్గం రేగొండ మండలం,లింగాల క్రాస్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల విద్యాలయాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యాలయంలోని వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యాలయంలో పరిస్థితులు బాగానే ఉన్నప్పటికీ, అక్కడక్కడా కొన్ని చిన్నచిన్న లోపాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా తరగతి గదిలో ఫ్యాన్లు,లైట్లు సరియైన వెంటిలేషన్ అందుబాటులో లేకపోవడం,చిన్నపాటి మరమ్మతులు అవసరం ఉండటం వంటి సమస్యలను గుర్తించడం జరిగింది.సంబంధిత అధికారులు వీటిని త్వరితగతిన పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విదంగా రాష్ట్ర స్థాయిలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో గత సంవత్సరం మంచి ర్యాంక్ లు సాధించడం జరిగింది. ఇక్కడ విద్యార్థినులకు మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు, క్రమ శిక్షణతో మంచి లక్ష్యంతో చదువుతున్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యాలయంలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను ఇదే విధంగా మెరుగ్గా నిర్వహించాలని ఆయన సూచించారు.

# సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు వస్తే అత్యంత ప్రాధాన్యతతో సేవలందించాలి








-వృద్ధుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి
-అనాథ వృద్ధులను ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించాలి
-సీనియర్ సిటిజన్స్ చట్టం ద్వారా పిల్లల పేరున ఉన్న భూములను తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన ఏకైక జిల్లా పెద్దపల్లి
-అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న డీసీపీ రామ్ రెడ్డి

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు ఏదైనా పనిమీద వచ్చినప్పుడు వారికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని డీసీపీ రామ్‌రెడ్డి తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్‌తో కలిసి డీసీపీ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లకు వచ్చే సీనియర్ సిటిజన్ల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే 112కు లేదా నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చే వృద్ధుల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టాన్ని ఉపయోగించి తెలంగాణలో పిల్లల పేరున రిజిస్ట్రేషన్ చేసిన భూములను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన సందర్భాలు పెద్దపల్లి జిల్లాలోనే చోటుచేసుకున్నాయని డీసీపీ తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి జిల్లాలో ఇలాంటి రెండు సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని డీసీపీ తెలిపారు.వృద్ధులను గౌరవించే కుటుంబాలు మంచి ఫలితాలను పొందుతాయని తెలిపారు. మన తల్లిదండ్రులను ప్రేమగా, గౌరవంగా చూసే విధానం పిల్లలపై కూడా ప్రభావం చూపుతుందని, భవిష్యత్తులో పిల్లలు కూడా అదే విధంగా తమను గౌరవించేలా కుటుంబంలో మంచి వాతావరణం కల్పించాలని సూచించారు.వృద్ధులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని డీసీపీ కోరారు. సుల్తానాబాద్‌లో ప్రభుత్వ వృద్ధాశ్రమం అందుబాటులో ఉందని తెలిపారు. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు తదితర ప్రాంతాల్లో అనాథలు లేదా ఆదరణ లేని వృద్ధులు కనిపిస్తే వారిని గుర్తించి ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అనంతరం వయోవృద్ధులను సన్మానించారు.**

ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ కాళిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, రిటైర్డ్ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏత్తోండ పిఎసిసిఎస్ అధ్యక్షునిగా కోనేరు వెంకట సుబ్బారావును నియమించాలి

-రైతులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ విలేఖర్ల సమావేశంలో వెల్లడి

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 01.



కోటగిరి మండలంలోని ఎత్తోండ క్యాంప్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎత్తోండ పరిధిలో ఉన్న ఐదు గ్రామాల రైతులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వాగ్మరే ఆనంద్ మాట్లాడుతూ... గ్రామాల రైతులు అందరు కలిసి నామినేటెడ్ అధ్యక్ష పదవిని కోనేరు వెంకట సుబ్బారావును నియమించాలని వారు కోరారు. గతంలో కొత్త సోమశేఖర రావు చైర్మన్ పదవి చేపట్టిన సమయంలో 30 నుంచి 40 లక్షలు అవినీతి చేశారని ఆరోపించారు. అవినీతి బయట రాకుండా హైకోర్టుకు సంప్రదించి స్టే తెచ్చుకున్నారని అన్నారు. కొత్త సోమశేఖర రావు చేసిన అవినీతికి సంబందించిన డాటా 56 పేపర్లు మా వద్ద ఉన్నాయని పాత్రికేయ సమావేశంలో తెలిపారు. ఆయన విదేశాల కొరకు నాలుగు లక్షలు ఫ్లైట్ కు సంఘం నుండి ఖర్చు చేశారని అన్నారు. సహకార సంఘం డబ్బులతో ఐఫోన్ ఆయన కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 97 లక్షలు రికవరీ చేయాలని గతంలోని ఆడిటర్ నివేదిక ఇచ్చారని అన్నారు. వాటన్నిటిని కప్పిపుచ్చుకోవటానికే హైకోర్టు ద్వారా స్టే తెచ్చుకొని ఆయన బాగోతాన్ని రైతులకు తెలియకుండా ఉండటానికి అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారని వారు పేర్కొన్నారు. కొత్తగా అధ్యక్షునిగా నియాకమం అయినచో ఆయన చేసిన అవినీతిని బయట పడుతుందని భయంతో ఆందోళన చెందుతున్నాడని మండిపడ్డారు. 6వేల కింటాల వడ్లను ప్రాథమిక సహకార సిబ్బందితో పాటు ఆయన బంధువులు అమ్మినట్లు చూపిస్తూ బిల్లులు చేసుకొని డబ్బులు కాజేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఫనికుమార్, అగ్గు హనుమంతు, గోవింద్, శ్రీనివాసరావు, అల్లావుద్దీన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించాలి



-ఓటర్లను కార్యాలయాలకు పిలిచి నోటీసులు, పత్రాల స్వీకరణ చేయరాదు
-బీఎల్ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి, పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలి
-ఫారం-6, 7, 8 పెండింగ్, పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందించాలి
-ఎస్ఐఆర్-2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ
-తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

ఎస్ఐఆర్-2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డిజిల్లా కలెక్టర్లను ఆదేశించారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షవీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఫారం-6 డిక్లరేషన్ తప్పనిసరి**

కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధు లకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు.ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో లు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరెండెంట్ విజయ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1




శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటిం గ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ది దంగా డి.జె వినియోగించరాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# మిర్యాలగూడ పట్టణన్ని హరిత నగరంగా తీర్చిదిద్దాం

-గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హి సేవా 2006




మిర్యాలగూడ ప్రతినిధి// అక్టోబర్ 1:(తెలంగాణ పత్రిక):-

గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో "స్వచ్ఛతా హి సేవా 2026" విశేష కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్" ఒక రోజు, ఒక గంట, అందరం కలిసి అనే నినాదంతో పట్టణ పరిధిలో ప్రత్యేక శ్రమదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ - బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష - నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి, 1టౌన్ సీఐ నాగభూషణం, 2టౌన్ సీఐ సోమ నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా మిర్యాల గూడను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన నగరం -- హరిత నగరం" క్లీన్ సిటీ -గ్రీన్ సిటీ దిశగా ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నాయకులు మున్సిపల్ సిబ్బంది, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌కు ప్రభుత్వ అవార్డు





జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖకు ప్రభుత్వ అవార్డు లభించింది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అధికారులు, సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు వారిని అభినందించారు.

# క్రీడాకారులను అభినందించిన ఓదెల సర్పంచ్ కనికి రెడ్డి సతీష్




తెలంగాణ పత్రిక/ ఓదెల (అక్టోబర్ 01)

విద్యార్థులు అదే స్ఫూర్తితో క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు పాఠశాలకు తీసుకురావాలని సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు పేరం అక్షయ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు బీరం అరవింద్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు ఇద్దరి విద్యార్థులను సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో కీలకమని విద్యార్థులు అదే స్ఫూర్తితో రాణించి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పాఠశాలకు తీసుకు వస్తారని ఆశిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ మంచి స్ఫూర్తితో ఆడి విజయం సాధించి మన పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పిడి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 2 3 4 5 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ లో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

# ఎల్లా పిచ్చిరెడ్డి చిత్రపటానికి నివాళులు.. ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి// అక్టోబర్ 1:(తెలంగాణ పత్రిక):-

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం. మాడుగులపల్లి మండలం,గారకుంట పాలెంలో ఆ గ్రామ వాస్తవ్యులు నిడమనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లా పిచ్చిరెడ్డి నెలమాసిక కార్యక్రమంలో నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి పాల్గొని, వారి చిత్రపటానికి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, పిచ్చిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచ్ కృపాకర్, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు.బాబాయ్ సెట్, కుక్కడం సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్, తోపుచర్ల సర్పంచ్ నన్నెబోయిన పార్వతమ్మ రమేష్, గోపాలపురం సర్పంచ్ వీరబోయిన నాగరాజు, ధర్మపురం మాజీ సర్పంచ్ యాదగిరి రెడ్డి, మాజీ యం.పి.టి.సి నరేందర్, ఉద్యమకారుడు పగిల్ల సైదులు, ఉప్పుల సుదర్శన్ రెడ్డి, అనంత రెడ్డి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

-ఎమ్మెల్యే ఆదేశానుసారం.

-కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ సమక్షంలో.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 1.

సుంకిశాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసినారు చెక్కుల వివరములు

1.చెరుకు ముత్తయ్య

44000/-

54000/-

2.నల్ల రంగయ్య

22000/-

3.రాగీరు ముత్యాలు

22000/-

ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరాస్వామి. తుమ్మల సత్యనారాయణ రెడ్డి. మొగిలిపాక నర్సింహ.(మాజీ సర్పంచ్ )పోలేపల్లి స్వామి. పోలేపల్లి బాలకృష్ణ. ఇంజమూరి రమేష్.పోలేపల్లి బాలనర్సింహా.పోలేపల్లి అశోక్. ం.ని చంద్ పాషా.వేముల మల్లయ్య. దేశాపాక సుదర్శన్.(గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు )కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

-జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ఎయిడ్స్ నిర్మూలన బైక్ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, నివారణ చర్యలు పాటించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, నివారణ మార్గాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కోసం అనేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సివిల్, ప్రభుత్వ ఆసుపత్రుల వరకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన ఒక్క ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి నివారణ, నియంత్రణకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ డా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై రైతన్నల ఆగ్రహం





-గంభీరావుపేటలో ప్రధాన రహదారిపై రైతుల ధర్నా..

-కామారెడ్డి -సిద్దిపేట రహదారిపై రెండు గంటల పాటు నిలిచిన వాహనాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 01

విద్యుత్ కోతలను నిరసిస్తూ గురువారం రోజున రైతులు ఆందోళనకు దిగారు. కాలిపోయిన మోటార్లను రోడ్డుపై వేసి నిరసన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటలపాటు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో రైతులను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని, లో వోల్టేజ్ కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కరెంటు కష్టాలతో అల్లాడుతున్న ప్రభుత్వం తమ బాధను పట్టించుకోవడంలేదని వాపోయారు.సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.ధర్నా స్థలానికి తహసిల్దార్ మారుతి రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ విద్యుత్ ఏఈ ఆనంద్ చేరుకొని రైతులకు సముదాయించే ప్రయత్నం చేయగా వాగ్వివాదానికి దిగారు. విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు విరమించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి







-ఆరు నెలల్లో అంతర్గాం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం పూర్తి చేయాలి

-భూ రీసర్వేకు ముందే రైతులకు సమాచారం అందించాలి

-నవంబర్ 10లోగా భూ రీసర్వే పూర్తి చేయాలి

-అంతర్గాం, ఆకెనపల్లి, రామగుండంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్-01 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఆదేశించారు. గురువారం అంతర్గాం మండలంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను, ఆకెనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను, రామగుండం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**ఆరు నెలల్లో తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం పూర్తి చేయాలి**

అంతర్గాం మండలంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచి, రానున్న 6 నెలల్లో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఏ ఈ ని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.

**భూ రీసర్వేకు ముందే రైతులకు సమాచారం ఇవ్వాలి**

అనంతరం ఆకెనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. భూ రీసర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు సర్వే సమయంలో తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా సమాచారం ఇవ్వాలని సూచించారు. భూ రీసర్వే ప్రక్రియను నవంబర్ 10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సర్వేయర్లను కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, పకడ్బందీగా పనులు చేపట్టాలని సూచించారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి**

రామగుండం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం-6 ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ పూర్తి చేయాలని సూచించారు.తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డులు, సంబంధిత ప్రక్రియల పురోగతిని పరిశీలించి,పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఏడీ సర్వేయర్ సోమేశ్వర్, అంతర్గాం తహసీల్దార్ పడాల ప్రసాద్ రావు, రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు, అంతర్గాం మండల సర్వేయర్ లలిత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

# నీట్‌లో వైద్య విద్య సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1



2026 సంవత్సరంలో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో సీట్లు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగిత్యాల జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం నల్ల పోచమ్మ తల్లి దేవాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య విద్యలో సీట్లు సాధించిన మామిడిపెల్లి రిశ్వంత్, కనికరపు అంజలి, వేముల శ్రీకర్, వేముల జాహ్నవి నలుగురు విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి 5,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఉన్నత విద్యలో మరింత రాణించి సమాజానికి సేవ చేయాలని సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు ఇందూరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి షేర్ల రాజేశం, కోశాధికారి గైని శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు గైని లచ్చన్న, జగిత్యాల పట్టణ అధ్యక్షులు చింత రమేష్, మేదరి కుల రాష్ట్ర వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ చింత రమేష్, డాక్టర్ ఎనుగందుల నరేష్, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్‌పై విస్తృత ప్రచారం కల్పించాలి

-ప్రతి విద్యుత్ వినియోగదారుడు పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-మూడు రోజుల సేవా సేతు అభియాన్ సదస్సుల్లో స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

-పట్టణ ప్రాంతాలు, ఉద్యోగుల కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలి

-పీఎం సూర్య ఘర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవా సేతు అభియాన్ సదస్సులను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తా సమీపంలోని విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన పీఎం సూర్య ఘర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే సేవా సేతు అభియాన్ క్యాంప్‌లో ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునేందుకు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఎన్పీడీసీఎల్, టీజీ రెడ్కో అధికారులు, బ్యాంకర్లు, సోలార్ వెండర్లు ఒకే వేదికపై అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు అవసరమైన సమాచారం, సేవలు ఒకేచోట లభిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యుత్ వినియోగదారుడు సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, ఉద్యోగులు అధికంగా నివసించే కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి పీఎం సూర్య ఘర్ పథకం, సోలార్ విద్యుత్ వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ గంగాధర్, డీఈ బాలయ్య, ఏడీఈ మల్లేశం, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, సోలార్ వెండర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభీష్టం మేరకు ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలి

-కన్నాయిగూడెం నుంచి భద్రాచలం వరకు రహదారిని చూస్తే పాలన తీరు అర్థమవుతుంది.

-ఆంధ్రప్రదేశ్ సిపియం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు.

-ముంపు మండలాల సమస్యలపై సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోటార్‌సైకిల్ యాత్ర.

-యాత్రకు రాజుపేటలో సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ ఘన స్వాగతం.





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 1

పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రజాభీష్టం మేరకు ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ముంపు మండలాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు సీపీఎం పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్‌సైకిల్ యాత్ర భద్రాచలం సరిహద్దుకు చేరుకుంది. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంలోని రాజుపేట వద్ద సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు. సిపిఐఎం భద్రాచలం పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. రాజుపేట సెంటర్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ కుంజ బొజ్జి స్మారక స్థూపానికి ఏపీ రాష్ట్ర కార్యదర్శి బి శ్రీనివాసరావు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపు ప్రభావానికి గురైన గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపడం లేదని అన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వారి సమస్యల పట్ల వివక్ష చూపుతున్నాయని ఆరోపించారు. కన్నాయిగూడెం నుంచి భద్రాచలం వరకు ఉన్న రహదారి దుస్థితిని చూస్తే కూటమి ప్రభుత్వ పాలన ఎలా ఉందో అర్థమవుతుందని ఆయన విమర్శించారు. సరిహద్దు గ్రామాల అభివృద్ధి, రహదారులు, రవాణా, మౌలిక వసతుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎటపాక భద్రాచలం సరిహద్దులో ఉన్న కరకట్ట స్లూయిజ్ మరమ్మత్తుల విషయంలో రెండు ప్రభుత్వాలు ఎవరికి వారే పట్టనట్టు వ్యవహరిస్తూ ప్రజలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం నుంచి భద్రాచలం పట్టణాన్ని రక్షించేందుకు కరకట్టను పునర్నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వి. శ్రీనివాసరావు అన్నారు. భద్రాచలం రక్షణకు శాశ్వత పరిష్కారం చూపేలా కరకట్ట పునర్నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై శాస్త్రీయమైన అంచనా లేకుండా అడ్డగోలుగా విభజించడం వల్ల ఇప్పుడు అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు. పోలవరం ప్రాజెక్ట్ తో భద్రాచలం పట్టణానికి రామాలయానికి సైతం ముంపు తప్పదని నీటిపారుదల శాఖ నిపుణులు హెచ్చరిస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. ముంపు మండలాల ప్రజల సమస్యలు పునరావాసం, మౌలిక వసతులు, సరిహద్దు గ్రామాల సమస్యలను ప్రస్తావిస్తూ మోటార్‌సైకిల్ యాత్ర కొనసాగుతోందని వి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ మోటార్ సైకిల్ యాత్రలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు లోత రామారావు, పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఐ వెంకటేశ్వర్లు పాల్గొనగా సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి భద్రాచలం గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగ, ఐలు జిల్లా నాయకులు ఎం వి ప్రసాద్ రావు,పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కొలగాని రమేష్, జీవనజ్యోతి, కనక డి రాఘవయ్య, అజయ్ కుమార్, కుంజ శ్రీనివాస్ లు పాల్గొని మోటార్ సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం పలికారు.

# జీజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

మిర్యాలగూడ ప్రతినిధి// అక్టోబర్ 01:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణం లోని జీజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. జనయేత్రి ఫౌండేషన్ మరియు రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కామిశెట్టి సత్యనారాయణ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి వాకర్స్‌తో పాటు పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి 17వ వార్డు కౌన్సిలర్, ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో జీజేసీ గ్రౌండ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాకర్స్‌తో పాటు పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ లు మాట్లాడుతూ పట్టణంలోని పేద ప్రజలు, వాకర్స్ ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతోనే ఈ క్యాంప్ ఏర్పాటు చేశామని, దీనికి సహకరించిన జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మునీర్, కామిశెట్టి సత్యనారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణం లో వివిధ వైద్య విభాగాల్లో నిపుణులుగా పేరుపొందిన డాక్టర్లు బాలాజీ, నాగేశ్వరరావు, నాగు నాయక్, వికాస్, రాంబాబు, ప్రసాద్ నాయక్, మణికంఠ, నిఖిల్ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడమే కాకుండా, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన డాక్టర్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, మెడిసిన్ అందించిన దాతలను, వారి సిబ్బందిని జీజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జానకిరామ్ రెడ్డి,వెంకట్ రత్నం, కోశాధికారి చిన వెంకన్న, కార్యదర్శులు పులి శ్రీనివాస్ గౌడ్, నామ రత్నకుమార్, డైరెక్టర్లు సక్రాం నాయక్, శ్రీను,సైదులు, మహేష్ రెడ్డి, రాధి రాజేశ్వరి, అశోక్, నాగరాజు కృష్ణ రెడ్డి అలాగే సభ్యులు ఇద్దయ్య, పిచ్చయ్య, హేమ్ల నాయక్, నాగు నాయక్, వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్, బద్య నాయక్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరణించిన గొర్లకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి వేల్పుల



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 1.

మంగళవారం బీబీనగర్ ప్రాంతంలో రైలు ప్రమాదంలో 350 మరణించిన గొర్లకు ప్రభుత్వం ఎక్స్గ్రేసి అందించాలని జిల్లా గొర్ల పెంపకం దారుల యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు, యాదవ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాదిత గొర్ల కాపరి కృష్ణయ్యను పరామర్శించి అనంతరం ప్రమాద స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన గొర్రెల వలన కాపరికి సుమారు 50 లక్షల నష్టం వాటిల్లిందని, నష్టపోయిన గొర్ల కాపరికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, పూర్తి సబ్సిడీతో బాధిత గొర్ల కాపరికి 350 గొర్రెలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి గొర్ల కాపరికి ఇన్సూరెన్స్ తో పాటు గొర్లకు ఉచిత ఇన్సూరెన్స్ అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పస్రా పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది అక్టోబర్ 01:



ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో గురువారం పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ వైద్య సిబ్బందితో మాట్లాడి ఓపీ సేవలు, రోగుల వివరాల నమోదు, వైద్య రికార్డులు, మందుల నిల్వలు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలను స్వయంగా పరిశీలించి, ప్రజలకు అవసరమైన మందులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీకి వచ్చే గిరిజన ప్రాంత ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పీఓ సూచించారు. ఆసుపత్రిలోని సదుపాయాలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను కూడా ఆయన పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుల నియామక ప్రకటన

-ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీలత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 1



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా అతిథి ఉపాధ్యాయుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీలత తెలిపారు వీరికి అర్హతలు డిగ్రీతో పాటు బి.ఎడ్ ఒక సంవత్సరం డిప్లొమా ప్రత్యేక విద్యలో పీజీ ప్రొఫెషనల్ డిప్లొమా కలిగి ఉండాలి ఇట్టి నియామకం తాత్కాలిక పద్ధతిన నవంబర్ 2026 నుండి మార్చి 2027 (5 నెలలు) మాత్రమే. స్థానికులకు ప్రాధాన్యం కలదు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుండి 10వ తేదీ వరకు దమ్మన్నపేట పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏ శ్రీలత తెలిపారు.

## ఒక్క సిరా చుక్క వేల మెదళ్లకు చలనం ఉద్యమ గళం కేసీఆర్ ప్రెస్ మీట్ కోసం నిరీక్షిస్తున్న తెలుగు నేల



తెలంగాణ పత్రిక విశ్లేషణ ఆత్మకమైన స్పెషల్ స్టోరీ

తెలుగు రాష్ట్రాల రాజకీయ యవనికపై తనదైన చెరగని ముద్ర వేసి, తెలంగాణ స్వరాష్ట్ర సాధనతో పాటు అసమాన పరిపాలనా దక్షతను ప్రపంచానికి చాటిచెప్పిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రసంగం వినేందుకు కోట్ల మంది ప్రజలు అత్యంత ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజానీకంలోనూ ఆయన మైక్ ముందుకు వస్తే ఎలాంటి విశ్లేషణ చేస్తారో, ఏ అంశాలపై మాట్లాడతారో అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. తెలంగాణ ఉద్యమంలో మాటలతో ఏరిపారేసిన పౌరుషం -- బాణాలైన అక్షరాలు తెలంగాణ ఉద్యమ చరిత్రను తిరగేస్తే కేసీఆర్ గొంతుక ఒక నిప్పు కణికలా ప్రకాశిస్తుంది. నాటి సమైక్య పాలకుల కుట్రలను, అబద్ధాలను తన వాక్చాతుర్యంతో, బలీయమైన ఆధారాలతో ఏరిపారేసిన తీరు అపూర్వం. ప్రత్యర్థులు విసిరిన విమర్శల బాణాలను తన పదునైన వ్యాఖ్యలతో తిప్పికొడుతూ, నిరసనజ్వాలలను ఊరూరా రగల్చడంలో ఆయన మాటలే కీలక పాత్ర పోషించాయి. ఆయన గళం విప్పితే సీమాంధ్ర పాలకుల గుండెల్లో రైళు పరిగెత్తేవి, అదే సమయంలో ఉద్యమకారుల్లో నవనాడులూ ఉప్పొంగే ఆవేశం నిండేది. మాటలతో విప్లవాన్ని సృష్టించి, లక్షలాది మందిని ఒకే తాటిపైకి తెచ్చిన ఏకైక రాజకీయ సమరయోధుడు కేసీఆర్. పదేళ్ల బాలుడి నుంచి వంద ఏళ్ల వృద్ధురాలి దాకా -- మాటల్లో కడుపు నింపే కమ్మదనం కేసీఆర్ ప్రసంగం ఉందంటే అది కేవలం వార్త కాదు, ఒక భావోద్వేగ పండుగ. పదేళ్ల పసిపాప నుంచి నూట పదేళ్ల ముసలమ్మ వరకు ప్రతీ ఒక్కరూ ఆయన మాటల కోసం తహతహలాడటం ప్రపంచంలోనే అత్యంత అరుదైన దృశ్యం. ఆయన మాటల్లో ఒక అమృతం ఉంటుంది, ఇంటి పెద్ద దిక్కులా కడుపు నింపే ఆప్యాయత, తీపి కమ్మదనం నిండి ఉంటాయి. తెలంగాణ నేల యాసలోని వైవిధ్యాన్ని, సామెతల సౌందర్యాన్ని, పల్లె పదాల సోయగాన్ని మేళవించి ఆయన మాట్లాడుతుంటే ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో మనిషి మాట్లాడుతున్నట్లే అనుభూతి చెందుతారు. ఆ బంధం మాటలకు అతీతమైనది, గొంతులోంచి వచ్చే ప్రతీ పదం ప్రజల హృదయాలను నేరుగా తాకుతుంది. తొమ్మిదేళ్ల స్వర్ణయుగం -- భారతదేశ చరిత్రలోనే అపూర్వ పథకాల ప్రవాహం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ అందించిన తొమ్మిదేళ్ల పాలన భారత పరిపాలనా చరిత్రలోనే ఒక స్వర్ణాక్షర ఘట్టం. నాటి సమైక్య పాలనలో ఎండమావిలా మారిన తెలంగాణను, స్వల్ప వ్యవధిలోనే సస్యశ్యామలం చేసిన ఘనత ఆయన విజన్‌కే దక్కుతుంది. నాడు దేశంలో ఏ ఒక్క రాష్ట్రం కూడా ఊహించని, అమలు చేయలేని విప్లవాత్మక సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆయన శ్రీకారం చుట్టారు. రైతు సంక్షేమానికి పీఠముడి వేస్తూ 'రైతు బంధు' ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని అందించి, రైతు గుండెలకు ధైర్యాన్నిచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్. సాగునీటి రంగంలో విప్లవం తీసుకొచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరందించిన మిషన్ భగీరథ పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయి. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 'కళ్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్', గర్భవతులకు 'కేసీఆర్ కిట్', దళితుల ఆర్థిక వికాసానికి 'దళిత బంధు', ఉచిత విద్యుత్ సరఫరా, ఆసరా పెన్షన్లు, గురుకుల విద్యాలయాల ఏర్పాటు... ఇలా ప్రతి ఇంట్లో ఒక కేసీఆర్ పథకం లబ్ధిదారుడు ఉన్నాడంటే అతిశయోక్తి కాదు. స్వల్ప కాలంలోనే తెలంగాణను తలసరి ఆదాయం, విద్యుత్ ఉత్పత్తి, సంక్షేమంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. సంక్షేమానికి మారుపేరు -- ఇంటింటికీ చేరువైన కేసీఆర్ మార్కు పాలన కేసీఆర్ రూపకల్పన చేసిన పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా సమాజంలో అత్యంత దిగువన ఉన్న ప్రతి పౌరుడికి ఆర్థిక ధీమాను అందించాయి. వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లు గీత కార్మికులు, దివ్యాంగులకు నెలకు ఆసరా పెన్షన్లు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన మానవీయ కోణం ఆయన పాలనలో స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్రంలోని నలుమూలలా మౌలిక వసతుల కల్పన, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి సమాచార సాంకేతిక రంగానికి చిరునామాగా మార్చడం, నూతన సచివాలయ నిర్మాణం, జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఆయన పరిపాలనా కుశలతకు పరాకాష్ట. ఈ తరహా సమగ్ర ప్రణాళికతో స్వల్ప వ్యవధిలోనే ఒక నూతన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలబెట్టిన చరిత్ర భారతదేశంలో మరొకటి లేదు. అసమాన మేధో సంపత్తి -- ప్రసంగ శైలికి ప్రపంచవ్యాప్త ముగ్ధత ఒక సంక్లిష్టమైన సమస్య ఎదురైనప్పుడు దాని పూర్వాపరాలను, రాజ్యాంగ పరిజ్ఞానాన్ని, నీటిపారుదల ప్రాజెక్టుల గణాంకాలను అరచేతిలో వైకుంఠంలా క్లియర్-కట్‌గా వివరించగల మేధస్సు కేసీఆర్ సొంతం. తెలంగాణ యాసలోని కమ్మదనాన్ని, సామెతల చమత్కారాన్ని, పదునైన రాజకీయ విమర్శలను మేళవించి ఆయన మాట్లాడే శైలికి సమ్మోహితులు కానివారు ఉండరు. అందుకే ఆయన చేసే ప్రతి పత్రికా సమావేశం ఒక విజ్ఞాన గనిగా, రాజకీయ అధ్యయన పాఠ్యాంశంగా మారుతుంది. దేశవ్యాప్తంగా వ్యాపించిన ఆత్రుత -- కోట్ల హృదయాల నిరీక్షణ తెలంగాణ ప్రాంతంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశంలోని వివిధ పొరుగు రాష్ట్రాల ప్రజలు, విశ్లేషకులు కేసీఆర్ ప్రసంగం ఉందంటే పనులన్నీ పక్కనబెట్టి మరీ వీక్షిస్తుంటారు. పాత్రికేయులు అడిగే ఎంతటి గూడుపుఠాణీ ప్రశ్నలకైనా చిరునవ్వుతో, సమయస్ఫూర్తితో, ఆధారాలతో ఇచ్చే సమాధానాలు చూసి ప్రత్యర్థులు సైతం ఆశ్చర్యపోవాల్సిందే. "కేసీఆర్ మాటలే మెడిసిన్.. తెలంగాణకు తనొక ఎమోషన్" అని అభిమానులు ఆత్మీయంగా చెప్పుకోవడంలో ఆయన పట్ల ఉన్న గాఢమైన నమ్మకం ప్రతిబింబిస్తోంది. ఆ పదునైన గొంతుకను, ఆ మేధోధారను మళ్లీ మైక్ ముందుకు వచ్చి వినిపించాలని కోట్ల హృదయాలు తహతహలాడుతున్నాయి!

# ఉద్యోగులు, పింఛనర్లకు ప్రభుత్వం శుభవార్త

కరవు పరిస్థితులపై చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారురాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగుల్లో ఉన్న డీఏల్లో రెండు మంజూరు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బకాయిలను వాయిదాల్లో చెల్లిస్తారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరుకు నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనివల్ల ప్రభుత్వంపై ఏటా 2,500 కోట్ల రూపాయల భారం పడనుందని అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుమారు నాలుగు గంటల పాటు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయం**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున కరవు మండలాలను ప్రకటించి తగిన సాయం అందించాలని కేంద్రాన్ని తెలంగాణ కేబినెట్ కోరింది. త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు దిల్లీకి మంత్రుల బృందం వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సుమారు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలను రాష్ట్ర మంత్రివర్గం మంజూరు చేసింది. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్ పాలసీని మంత్రివర్గం ఆమోదించింది. వివిధ కేటగిరీల్లోని భూముల క్రమబద్ధీకరణ కోసం కొత్తగా దరఖాస్తులు స్వీకరించేందుకు వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని నిర్ణయించింది.

**ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ**

రాష్ట్రంలో ఎల్?నినో పరిస్థితులపై కేబినెట్?లో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 235 మండలాల్లో తీవ్ర వర్షభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. అఖిల పక్షంతో పాటు రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేసి ఉపశమన చర్యలపై సలహాలు సూచనలు స్వీకరించాలని సీఎం తెలిపారు. కరువు మండలాలు ప్రకటించడంతో పాటు.. రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి క్యాబినెట్ విజ్ఞప్తి చేసింది.

ఎల్‌నినో పరిస్థితులతో గణనీయంగా పెరిగిన విద్యుత్తు వినియోగంపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రంలో సాధారణంగా రోజుకు 15వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 19 వేల 892 మెగావాట్ల డిమాండ్ కు చేరింది.ఈ నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, అవసరమైన మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7 వేల 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది.

**కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలు ఇవే**

ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పునస్సమీక్షించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

ఈపీసీ విధానంలో చేపట్టిన ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉంటే వాటిని రద్దు చేయాలని నిర్ణయం

10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

తెలంగాణలో డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు ప్రత్యేక పాలసీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

కోహెడలో వరల్డ్ క్లాస్ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు కోసం 650 కోట్ల రూపాయలు మంజూరు

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని హరిణి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 1

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని ఇంద్రపల్లి హరిణి హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడు దేవరకొండ పవన్ కుమార్‌ను జూలూరుపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. 22.09.2026న మధ్యాహ్నం సుమారు 3 గంటల నుంచి 5 గంటల మధ్యలో వెంగన్నపాలెం గ్రామంలోని తన ఇంటి వద్ద ఇంద్రపల్లి హరిణి (18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు మృతురాలి తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొలుత క్రైమ్ నెంబర్.155/2026 యు/ఎస్194 బి.ఎన్.ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించగా, మెడకు వైర్ వంటి వస్తువుతో బిగించి హత్య చేసినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దీంతో కేసును యు/o 103(1) బిఎన్ఎస్ ఎస్కింద హత్య కేసుగా మార్చారు. దర్యాప్తులో మృతురాలు



హరిణి, నిందితుడు దేవరకొండ పవన్ కుమార్ (22), గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నట్లు, వివాహం చేసుకోవాలని భావించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అయితే ఇరువురి కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదాల నేపథ్యంలో హరిణి పవన్ కుమార్‌ను వివాహం చేసుకోవడానికి నిరాకరించినట్లు, ఈ కారణంతోనే నిందితుడు హరిణిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. హత్య అనంతరం నిందితుడు పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో నిందితుడు ఒంటిగూడిసె రోడ్‌లోని సీతారామ ప్రాజెక్టు కాలువ సమీపంలో దాచిపెట్టిన టీఎస్ -28-G-9583 నంబర్ గల గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని తీసుకుని దూర ప్రాంతానికి వెళ్లి ర్యాపిడోలో పని చేసుకుంటూ జీవించేందుకు ప్రయత్నిస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం పోలీసులకు అందింది. సమాచారం మేరకు జూలూరుపాడు సీఐ, ఎస్ఐ మరియు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు దేవరకొండ పవన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు.**

టీఎస్-28-జి-9583 నంబర్ గల గ్లామర్ బైక్ రెండు మొబైల్ ఫోన్లు --- ఒకటి మృతురాలి ఫోన్, మరొకటి నిందితుడి ఫోన బైక్ గేర్ వైర్ నిందితుడు ధరించిన షర్ట్ ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి కి 4 కోట్ల 72 లక్షల నిధులు

**-గిరిజన తండాల్లో కమ్యూనిటీ హాల్ లకు కోటి 60 లక్షల నిధుల మంజూరు**

**-ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)

నియోజకవర్గంలో గిరిజన పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఆశ్రమ పాఠశాల , ల్లో సౌకర్యాల కల్పన, అభివృద్ధి పనులకు నాలుగు కోట్ల 72 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వెల్లడించారు. గురువారం లోకేశ్వరం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలమార్లు గిరిజన ఆశ్రమం పాఠశాలలకు వెళ్లి సమస్యలు తెలుసుకుని నిధులు ఇవ్వాలని సంబంధిత శాఖ మంత్రికి విన్నవించడంతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భైంసా లోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు ఒక కోటి 90 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని అదనపు తరగతి గదుల నిర్మాణం, కిచెన్ సెడ్ డైనింగ్ హాల్ కోసం నిధులు ఇచ్చామని



చెప్పారు. అదేవిధంగా కుబీర్ మండలంలోని దోడర్న గిరిజన ఆశ్రమ పాఠశాలకు 99 లక్షల రూపాయల నిధులు కేటాయించమన్నారు. తానూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు కోటి 73 లక్షల రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గిరిజన తండాల్లో 15 కమ్యూనిటీ హాల్ లకు కోటి 60లక్షల రూపాయల నిధులు నియోజకవర్గంలో ని 15 గిరిజన తండాల్లో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి కోటి 60 లక్షల రూపాయల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. ఒక్కో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కుభీర్ మండలంలోని రంగశివిని తండా, బ్రహ్మేశ్వర్ తండా, ఫకీర్ నాయక్ తాండ, దోడర్న తండా నెంబర్5, రంజని తాండ,లోకేశ్వరం మండలంలోని నరసింహ నగర్ తాండ,నగర్ తండా, తానుర్ మండలంలో ఝరితండా,హిప్నల్లి తాండ, బామ్నీ తాండ, ముధోల్ మండలంలో చింతకుంట తండా, ఎడ్ బిడ్ తండా,విట్టొలి తండా,కుంటాల మండలంలో అంబకంటి తండా హన్య తండాల్లో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సంబంధిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ధన్యవాదాలు తెలిపారు.

**అభివృద్ధికి నిధులు తెచ్చినందుకు ధన్యవాదాలు**

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాల కోసం నాలుగు కోట్ల 72 లక్షల రూపాయలు నిధులు, తండాల్లో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి కోటి ?60 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే పవా ర్ రామరావ్ పటేల్ కు భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎల్ నీనోతో ఏర్పడ్డ కరువు పరిస్థితులవల్ల కేంద్రం వ్యవసాయ కూలీలకు ఉపాధి పెంచాలి

**-అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం (ఏఐపికెఎంఎస్) అధ్యక్షులు ఎం కృష్ణ,**

కామారెడ్డి, అక్టోబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎల్ నీనోతో ఏర్పడ్డ కరువు పరిస్థితులవల్ల కేంద్రం వ్యవసాయ కూలీలకు ఉపాధి పెంపు కోసం 2లక్షల కోట్లు కేటాయించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం (ఏఐపికెఎంఎస్) అధ్యక్షులు ఎం కృష్ణ, ప్రధానకార్యదర్శి పి రామకృష్ణలు గురువారం కామారెడ్డి జిల్లా కేంద్ర పత్రికప్రకటనలో డిమాండ్ చేశారు.

వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎల్ నీ నో కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు అదనంగా రెండు లక్షల కోట్ల కేటాయించాలి గ్రామీణ ప్రాంతంలో పని అడిగిన వారందరికీ పని కల్పించాలి సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించాలని,రోజు కూలి 700 ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా గ్రామీణ ప్రాంతాలు ఉపాధి పనిని 150 రోజులు కల్పించాలన్నారు రోజు కూలి 600 ఇవ్వాలని ఇందిరమ్మ భరోసా సంవత్సరానికి 12000 వెంటనే అమలు చేయాలని . తదితర డిమాండ్లపై వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ రెండో తేదీన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమానికిపిలుపునిచ్చిందని తెలిపారు.అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం (ఏఐపికెఎంఎస్) ఆధ్వర్యంలో ఆందోళనలలో పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమంను జయప్రదం చేయాలని పిలుపును ఇచ్చారు. అక్టోబర్ 2 దేశ వ్యాప్తంగా ఆందోళనలలో వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు .

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఈత వనాలతో గీత కార్మికులకు ఉపాధి.. చెరువులకు భద్రత





-గతంలో నాటిన ఈత చెట్ల నుంచి కల్లు వస్తోంది
-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
-అక్కెనపల్లిలో ఈత వనాల పెంపకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
-ఆయిల్‌పామ్ తోట సందర్శన

నంగునూరు, అక్టోబరు1(తెలంగాణ పత్రిక): ఈత వనాల పెంపకం ద్వారా చెరువు కట్టకు భద్రత కల్పించడంతో పాటు గీత కార్మికులకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించ వచ్చని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గతంలో మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా చెరువుల పునరుద్ధరణ సమయంలో పెద్ద ఎత్తున ఈత చెట్లను నాటామని చెప్పారు. ప్రస్తుతం ఆ చెట్లనుంచి కల్లు గీస్తూ గీత కార్మికులు ఆదాయాన్ని పొందుతున్నారని తెలిపారు. సిద్ధిపేట జిల్లా అక్కెనపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఈత వనాల పెంపకం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నకోడూరు, లింగారెడ్డిపల్లి, పుల్లూరు, చింతమడక తదితర గ్రామాల్లో నాటిన ఈత చెట్ల నుంచి గీతా కార్మికులు ప్రస్తుతం కల్లు గీస్తున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ఈత వనాల పెంపకం వల్ల చెరువు కట్టకు రక్షణ లభించి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయని పేర్కొన్నారు. గతంలో నాటిన చెట్లను గ్రామస్తులు ఎంతో శ్రద్ధగా సంరక్షించారని తెలిపారు. అదే స్ఫూర్తితో అక్కెనప ల్లిలో కొత్తగా నాటిన 500 ఈత చెట్లను కాపాడుకోవాలని కోరారు. ఈత చెట్లను నాటిన తర్వాత కనీసం రెండేళ్ల పాటు జాగ్రత్తగా సంరక్షిస్తే అవి దీర్ఘకాలం ఉపాధిని అందించే వనరులుగా మారుతాయని చెప్పారు. ఈత వనాల సంరక్షణలో గ్రామస్తులతో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది భాగస్వాములు కావాలని సూచించారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన గీత కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు నిర్ణయాలు తీసుకున్నామని హరీశ్ రావు తెలిపారు. చెట్టు పన్ను రద్దు, కొత్త సొసైటీల ఏర్పాటుకు అవకాశం, పాత బకాయిల రద్దు, ఆటోమేటిక్ రెన్యూవల్ విధానం వంటి చర్యలతో గీత కార్మికులకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. జిల్లాలోని చెరువులకు కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. చెరువులు నిండుగా ఉంటే గ్రామాలకు, రైతులకు, పశు పోషకులకు, గీత కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. పెద్దవాగుపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో వ్యవసాయానికి మేలు జరిగిందని తెలిపారు. తాటి, ఈత చెట్ల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నింపాలని తాను పోరాడుతున్నట్లు తెలిపారు. గోదావరిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ మోటార్లను పూర్తిస్థాయిలో నడపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రంగనాయక సాగర్‌కు నీరు చేరకుండా మోటార్లను రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే నడుపుతున్నారని చెప్పారు. దీనివల్ల పంటలకు నష్టం వాటిల్లుతోందని వాపోయారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. అక్కెనపల్లిలో ఆయిల్ పామ్ తోటను హరీశ్ రావు సందర్శించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కలిగే ప్రయోజనాలపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఆయిల్ ఫెడ్ అధికారులకు సూచించారు. ఈ పంట సాగుపై రైతుల్లో నమ్మకం పెంచి, సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయిల్ పామ్ రైతులకు అవసరమైన యూరియా, సాగునీరు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు సాగులో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. పంటల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈత వనాల పెంపకం గీత కార్మికులకు దీర్ఘకాలిక ఉపాధితో పాటు చెరువుల పరిరక్షణకు దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, అనుబంధ వృత్తులను ప్రోత్సహించేందుకు ప్రజలు, రైతులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# క్రిటికల్ కేర్ సెంటర్‌పై విష ప్రచారం మానుకోవాలి



-చేతనైతే క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తి చేయాలి బీజేపీ




నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)
వ్యక్తిగత విమర్శలు చేస్తే ఇంద్రకరణ్ రెడ్డికి ఇదే ఆసుపత్రిలో మానసిక చికిత్స ఇప్పిస్తాం: బీజేపీ నేతల ఘాటు వ్యాఖ్యలు నిర్మల్‌లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్‌పై మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి (ఐ కె ఆర్) చేస్తున్న ఆరోపణలు, విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారానికి దిగుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం సుమారు 23.74 కోట్ల భారీ నిధులతో నిర్మల్‌కు ఈ అత్యాధునిక క్రిటికల్ కేర్ సెంటర్‌ను మంజూరు చేసింది. బీజేపీ శాసనసభాపక్ష నేత (బి జె ఎల్ పి లీడర్స్), స్థానిక శాసనసభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించారు. అలాగే, ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసిన ఘనత కూడా ఆయనదే. ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. సుమారు 10 కోట్ల విలువైన వైద్య పరికరాలు, ఫర్నిచర్, ఇతర సదుపాయాలను సమకూర్చాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్క పరికరాన్ని కూడా అందుబాటులోకి తీసుకురాలేదు. వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాలు, మానిటర్లు, హారిజాంటల్ ఆటోక్లేవ్‌లు, డీఫిబ్రిలేటర్లు, మెకనైజ్డ్ లాండ్రీ, డైట్‌రీ సేవలు, పారామానిటర్లు ఎల్సా రీడర్–వాషర్ వంటి కీలక సదుపాయాలు ఇప్పటికీ లేవు. పల్స్ ఆక్సీమీటర్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు కూడా ఏర్పాటు చేయలేదు. ల్యాబ్, ఎక్స్‌రే, ఫోలీ క్యాథెటర్ టెక్నీషియన్లను సైతం నియమించలేదు. కనీస వైద్య పరికరాలు, సదుపాయాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ లోపాలన్నింటినీ వెంటనే సరిచేసి క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తి చేయాలి. ఆసుపత్రి ప్రారంభమైన వెంటనే ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందాలన్నదే ఏలేటి మహేశ్వర్ రెడ్డి లక్ష్యం. అందుకే అవసరమైన పరికరాలు, సిబ్బందిని కేటాయించాలని ఆయన పదేపదే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రారంభోత్సవ తేదీని నిర్ణయించే అధికారం, అధికార యంత్రాంగం మొత్తం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయి. కేంద్రం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసి మిగిలిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను చూసి తల తిరుగుతోందని, ఐసీయూ లో చేరాల్సి వస్తుందని ఇటీవల ఇంద్రకరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ఇలాగే వ్యక్తిగత విమర్శలు కొనసాగిస్తే, ఇంద్రకరణ్ రెడ్డికి ఇదే ఆసుపత్రిలో మానసిక చికిత్స ఇప్పించే బాధ్యత కూడా తామే తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. నిర్మల్ ప్రజలు ఇప్పటికే ఇంద్రకరణ్ రెడ్డిని రాజకీయంగా తిరస్కరించారని, మరోసారి ప్రజల్లోకి వచ్చినా ఆయనకు ఆదరణ లభించదని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు. నలుగురిని వెంటబెట్టుకుని అసత్య ప్రచారం చేయడం మానుకుని, చేతనైతే క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరికరాలు, ఫర్నిచర్, సిబ్బందిని సమకూర్చి ఆసుపత్రిని యుద్ధప్రాతిపదికన ఫంక్షనింగ్‌లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిర్మల్ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసేమ్మే రాజు, సాదం అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు గంజి రాజు, నరేష్, విఠల్, జింక సురేందర్, సూరజ్ నాయక్, కూన శశాంక్, అర్జున్, ఈశ్వర్, మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి, సర్పంచులు గంగారెడ్డి, సాహెబ్ రావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి సద్బుది కలిగించాలని అమ్మవారికి పూజలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 1
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ మతం లో విభజన చేయాలనే దురుద్దేశంతో హిందూ దేవుళ్ళ పై వివక్షతో చేసిన విభజన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర ధార్మిక సెల్ పిలుపు తో రాజన్న సిరిసిల్ల జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని తాళ్ళల్లా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు రుద్రోజి శ్రీనివాస్ సర్వోత్తమ్ దేవేందర్ నాయక్ నర్సింలు రవీందర్ నాయక్ పూల్య నాయక్ శేఖర్ యాదవ్ నరేష్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి: ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబరు 01:



ఐటీడీఏ సమావేశ మందిరంలో డీడీలు, ఆర్‌సీఓలు, డీటీడీఓలు, ఏటీడీఓలు, డిప్యూటీ ఈవోలు, ఏసీఎంఓలు, జీసీడీఓలతో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది ఖాళీల వివరాలను సమీక్షించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యతో పాటు క్రీడలు, ఎక్స్‌ట్రా కరిక్యులర్, క్లబ్ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల ఫలితాలను విశ్లేషించి, విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. దసరా సెలవుల అనంతరం అకడమిక్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ కార్యక్రమాలకు స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన విద్యార్థులకు ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల విద్యార్థుల యూనిఫాం స్టిచింగ్ పనుల పురోగతిని వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. ఈ సమావేశంలో డీడీలు, ఆర్‌సీఓలు, డీటీడీఓలు, ఏటీడీఓలు, డిప్యూటీ ఈవోలు, ఏసీఎంఓలు, జీసీడీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాచారెడ్డిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్




కామారెడ్డి, అక్టోబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ.

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులను, సంబంధిత సిబ్బందిని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, కొనుగోలు మరియు చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆయన అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మహమ్మద్ అలీ షబ్బీర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి సొసైటీ చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నౌసిలాల్, మాచారెడ్డి గ్రామ సర్పంచ్ సంతోష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు శ్రీధర్ రావు, ఆనంద్ రెడ్డి, లఖ్య నాయక్, నవీన్ రెడ్డి, వెంకట్ రాజు, పంతం స్వామి, వెంకట్ రెడ్డి, పీట్ల శ్రీనివాస్, సులోచన, లడ్డు, సర్పంచులు వినోద ప్రభాకర్, అనిల్, శంకర్ నాయక్, రాంచంద్రం, ఉపసర్పంచ్ రాజు, బన్సీలాల్, రాజిరెడ్డి, అజిజ్ సహకార సంఘం ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాతలకు సన్మానం

**-రక్తదాతల సేవలు అభినందనీయం**

**-డి.ఎస్.పి మధుసూదన్**




కామారెడ్డి, అక్టోబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిస్వార్ధంగా అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందజేస్తున్న రక్తదాతలు లక్కబత్తిని రవికుమార్ (దోమకొండ),ఎండి వాజిద్ (ఏ ఆర్ కానిస్టేబుల్),బద్దం నిశాంత్ రెడ్డి (భిక్నూర్), ఎండి జమీల్ అహ్మద్,పర్ష వెంకటరమణ లను కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్ మరియు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి డిఎస్పి మధుసూదన్ మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలు అని ఆపదలో ఉన్న వారి కోసం ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన రక్తదాతల సేవలు అభినందనీ యమని 20 సంవత్సరాల డాక్టర్ బాలు ఆధ్వర్యంలో రక్తదానంలో చేసుకున్న సేవలను అభినందించడం జరిగింది. ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి రక్తదాన కార్యక్రమాలను కామారెడ్డి నుండి ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, 20 సంవత్సరాల కాలంలో వేలాది యూనిట్ల రక్తాన్ని తల సేమియా బాధిత చిన్నారులకు 6 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించి భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్స్ ఆఫ్ రికార్డు లను స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రక్తదాతల సహకారంతోనే సాధించడం జరిగిందని అన్నారు.నిస్వార్ధంగా సేవ చేస్తున్న రక్తదాతలను అభినందించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు ఎండి జమీల్ అమ్మద్,తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యులు, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు కుసుమ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, సలహాదారులు జలిగామ శ్రీకాంత్,రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదాతలు పాల్గొన్నారు.

# ఛలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ మహాధర్నా విజయవంతం చేయాలి

**-ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ**

**-1/70 చట్టాన్ని కాపాడుదాం- ఆదివాసీల హక్కులను సాధిద్దాం.**

వెంకటాపురం. (నూగురు) అక్టోబర్ 01 : తెలంగాణ పత్రిక ::



ఆదివాసుల హక్కులు,భూములు,విద్యా,ఉద్యోగాలు,ఉపాధి,రాజకీయ ప్రాతినిధ్యం కోసం. కాపాడుకోవడమే లక్ష్యంగా ఛలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి గ్రామాలు పర్యటిస్తూ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఇందులో భాగంగా మంగువాయి గ్రామంలో ఆదివాసి యువత గ్రామ పెద్దలతో,తుడుం దెబ్బ జాతీయ నాయకులు యసం రాజు,ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్సా నరసింహమూర్తి,గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పర్షిక సతీష్ మాట్లాడుతూ.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఈ రాష్ట్ర ప్రభుత్వాలు 5వ షెడ్యూల్ ప్రాంత చట్టాలను కాలరాస్తున్నాయని ఈ మేరకు ప్రభుత్వాలపై ఆదివాసి సమాజం మొత్తం తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గిరిజనేతరులు 1/70 చట్టాన్ని సవరించాలని సుప్రీంకోర్టులో వేసిన కేసు పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి,ఆదివాసుల హక్కులను కాపాడే విధంగా రీకౌంటర్ పిటిషన్ దాఖల చేయాలని,అలాగే ఏజెన్సీ ప్రాంత ఆదివాసుల భూములను పరిరక్షణ,ఆక్రమణల నివారణ, చట్టాలు అమలు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ ద్వారా 29 శాఖలో ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.అలాగే 3 జీవో స్థానంలో కొత్త జీవో ని తీసుకొచ్చి చట్టబద్ధత కల్పించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ మహాధర్నా కార్యక్రమం ఉంటుందని దీనికోసం,యవత్ ఆదివాసి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనేం ప్రతాప్,ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా కన్వీనర్ కుంజ మహేష్,మండల అధ్యక్షుడు వాసం నారాయణ,తుడుం దెబ్బ మండలం అధ్యక్షుడు కణితి వెంకటకృష్ణ,ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు తుర్స కృష్ణబాబు,గ్రామస్థులు పూనెం జీవన్,బొగ్గుల పాపారావు,మీడం బాలరాజు,కట్టం భీమయ్య బొగ్గుల దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పనులు చేయిస్తున్న స్కూల్ యజమాన్యం






**-ఘటనలకు వర్కర్లే బాధ్యులంటూ నిందలు వేస్తున్నారని విమర్శలు**

**-బాధిత వాచ్‌మెన్‌కు న్యాయం చేయాలని కోరుతున్న స్థానికులు**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు పట్టణంలోని అన్నారం రహదారి సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహారశైలిపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులతో వంట పనులు, ఇతర పనులు చేయిస్తున్నారని, పాఠశాలలో ఏదైనా ఘటన చోటుచేసుకున్నప్పుడు మాత్రమే బాధ్యతను వర్కర్లపైకి నెట్టివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనలకు సంబంధించి ఉన్నతాధికారులకు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా సమాచారం అందిస్తున్నారని కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 28న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో విద్యార్థులతో కట్టెలు కొట్టించిన క్రమంలో ఓ విద్యార్థికి పంటికి గాయమైందని సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్‌ను బాధ్యుడిగా చూపేందుకు ప్రయత్నాలు జరిగాయని బాధిత వర్గాలు ఆరోపిస్తున్నాయి. తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి, వర్కర్ వల్లే ప్రమాదం జరిగిందని చెప్పాలని సూచించారని పేర్కొంటున్నారు.

**వాచ్‌మెన్‌ను విధులకు రానివ్వడం లేదని ఆరోపణ**

గత తొమ్మిదేళ్లుగా పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న మంగీలాల్‌ను ప్రిన్సిపాల్ విధులకు రానివ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి. తన మాట వినకపోతే ఉన్నతాధికారులతో మాట్లాడి ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరించారని మంగీలాల్ వాపోయారు. ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పినా విద్యార్థి ప్రమాదానికి తననే బాధ్యుడిగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలోని తరగతి గదుల్లోకి వెళ్లి ఘటనకు సంబంధించిన వాస్తవాలను ఎవరూ బయటకు చెప్పకూడదని విద్యార్థులను హెచ్చరిస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**నన్నెందుకు తొలగిస్తారు సార్..?**

పాఠశాల వాచ్‌మెన్ మంగీలాల్ మాట్లాడుతూ...విద్యార్థి ప్రమాద ఘటనతో నాకు సంబంధం ఏముంది సార్ ..అయినా నన్నే బాధ్యుడిగా చేసి విధులకు రానివ్వడం లేదు. నన్ను తొలగించమని స్థానిక ఎంపీడీవో చెప్పారని ప్రిన్సిపాల్ అంటున్నారు. అయితే ఈ విషయంపై ఎంపీడీవోను అడిగితే తాను ఎవరినీ తొలగించమని చెప్పలేదని తెలిపారు అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తన భార్య శ్రీదేవిని కూడా ఎలాంటి కారణం లేకుండా విధుల నుంచి తొలగించారని మంగీలాల్ ఆరోపించారు. ఈ విషయాన్ని గతంలో ఆర్‌సీఓ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని, ప్రస్తుత ఆర్‌సీఓను కలిసినా న్యాయం జరగలేదని తెలిపారు. తాజాగా తనను లక్ష్యంగా చేసుకున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.

**ఎవరినీ తొలగించమని చెప్పలేదు**

ఈ విషయంపై ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా..నేను ఎవరినీ తొలగించమని చెప్పలేదు,ఒకరిని ఉద్యోగం నుంచి తొలగించే అధికారం కూడా నాకు లేదు,గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆహారం ఎలా అందిస్తున్నారు, మౌలిక వసతులు ఉన్నాయా లేదా అన్న అంశాలను పర్యవేక్షించడం వరకే నా బాధ్యత అని స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రిన్సిపాల్ చెబుతున్నట్లు ఎంపీడీవో చెప్పలేదని, ఎంపీడీవో వివరణకు ప్రిన్సిపాల్ వాదనకు పొంతన లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**విద్యార్థులతో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు**

విద్యార్థి గాయపడిన ఘటన, వాచ్‌మెన్‌పై తీసుకున్న చర్యలపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి తెచ్చి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధిత వాచ్‌మెన్‌కు న్యాయం చేయాలని మంగీలాల్ విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్-2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ








తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది అక్టోబరు 01:

ఎస్ఐఆర్-2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.దములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను

**వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.**

ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఫారం-6 డిక్లరేషన్ తప్పనిసరి.**

కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, ఎన్నికల విభాగం సిబ్బంది సలీం ,నితీష్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 20 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి





**-కరెంట్ లేక పంటలు ఎండుతుంటే.. రాజస్థాన్‌కు విద్యుత్ విక్రయిస్తారా?**

**-కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు**

**నంగునూరు, అక్టోబరు 1(తెలంగాణ పత్రిక):**

రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో-వోల్టేజ్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే విద్యుత్ కొరత ఉన్నప్పుడు సింగరేణి నుంచి 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు విక్రయించేందుకు జాయింట్ వెంచర్ ఒప్పందం ఎందుకు చేసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల, అక్కెనపల్లి, అంక్షాపూర్ గ్రామాల్లో హరీశ్‌రావు పర్యటించారు. రైతులతో మాట్లాడి విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నర్మెట సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. అక్కడ విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మీడియాకు వివరించారు.

**7 నుంచి 8 గంటలే కరెంట్ వస్తోంది**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రస్తుతం కనీసం 7 నుంచి 8 గంటల కరెంట్ కూడా సక్రమంగా రావడం లేదని ఆరోపించారు. నర్మెట సబ్‌స్టేషన్ పరిధిలో పరిశీలించినప్పుడు ఇదే పరిస్థితి కనిపించిందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించామని పేర్కొన్నారు. అప్పట్లో 24 గంటలకు బదులుగా 22 గంటలు విద్యుత్ సరఫరా అయినా విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు తాము ఇచ్చిన విద్యుత్‌లో సగం కూడా అందించలేకపోతున్నారని విమర్శించారు.

**లో-వోల్టేజ్‌తో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి**

లో-వోల్టేజ్ సమస్యతో రైతుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నంగునూరు మండలంలో ఈ వారంలోనే 41 ట్రాన్స్‌ఫార్మర్లు, 100 నుంచి 200 వరకు మోటార్లు కాలిపోయినట్లు రైతులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.

నర్మెట సబ్‌స్టేషన్‌లో పరిశీలించిన సమయంలో 11 కేవీ లైన్‌లో ఉండాల్సిన వోల్టేజ్ స్థాయితో పోలిస్తే తక్కువగా నమోదైందని పేర్కొన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.మోటారు కాలిపోతే దాన్ని తొలగించడం, తిరిగి అమర్చడం, కాపర్, వైండింగ్ పనులకు కలిపి రైతుకు సుమారు రూ.10 వేల వరకు ఖర్చవుతోందన్నారు. మరమ్మతుల కారణంగా రెండు రోజులపాటు పనులు నిలిచిపోతున్నాయని చెప్పారు. దీంతో పెట్టుబడి భారం పెరగడమే కాకుండా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**మూడు రోజులైనా అందని ట్రాన్స్‌ఫార్మర్లు**

పాలమాకుల గ్రామంలో మూడు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా కొత్తది ఏర్పాటు చేయలేదని రైతులు తనకు తెలిపారని హరీశ్‌రావు అన్నారు. నంగునూరులో మూడు, గట్లమల్యాలలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా మూడు రోజులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని పేర్కొన్నారు.

అంక్షాపూర్‌కు చెందిన ఓ యువ రైతు తన ఎనిమిది ఎకరాల పొలం విద్యుత్ సరఫరా లేక ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన వెంటనే కొత్తవి ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

**రెండు లక్షల వ్యవసాయ కనెక్షన్లు పెండింగ్**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. మెటీరియల్ కొరత పేరుతో కనెక్షన్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న నెలలోనే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేవారమని చెప్పారు. అప్పట్లో రూ.4,500గా ఉన్న డీడీ ఛార్జీలను ప్రస్తుత ప్రభుత్వం రూ.9,000కు పెంచిందని ఆరోపించారు. అయినప్పటికీ డీడీలు చెల్లించిన రైతులకు కనెక్షన్లు ఇవ్వడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**రోలింగ్ స్టాక్ లేక రైతులకు ఇబ్బందులు**

గత ప్రభుత్వ హయాంలో 100 కేవీఏ, 63 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను రోలింగ్ స్టాక్‌లో అందుబాటులో ఉంచేవారమని హరీశ్‌రావు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగానే దాని స్థానంలో మరొకటి ఏర్పాటు చేసేవారని చెప్పారు. ప్రస్తుతం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతుల కోసం తీసుకెళ్తున్నారని, అది తిరిగి వచ్చే వరకు రైతులు మూడు రోజులపాటు వేచి చూడాల్సి వస్తోందని ఆరోపించారు. అన్ని జిల్లాల్లోని విద్యుత్ శాఖ స్టోర్లలో అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలనుఅందుబాటులో ఉంచాలని కోరారు.

**రాష్ట్రంలో కొరత.. రాజస్థాన్‌కు విద్యుత్ విక్రయమా?**

రాష్ట్రంలో రైతులకు సరిపడా విద్యుత్ అందడం లేదని ఆరోపించిన హరీశ్‌రావు, సింగరేణి నుంచి 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు విక్రయించే అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర రైతుల అవసరాలను తీర్చకుండా ఇతర రాష్ట్రాలకు విద్యుత్ విక్రయించడంలో ఔచిత్యమేమిటని నిలదీశారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కనీసం 20 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. రాత్రి వేళల్లోనూ నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పంటలకు నీరు అందించడం అత్యవసరమని పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి హరీశ్ రావు డిమాండ్లు**

విద్యుత్ సమస్యలపై ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలని హరీశ్‌రావు కోరారు. గతంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడినా సబ్‌స్టేషన్లను సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రస్తుతం పరిస్థితిని పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు." రైతులకు రోజుకు 20 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి. లో-వోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోగానే కొత్తవి ఏర్పాటు చేయాలి. అన్ని జిల్లాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల రోలింగ్ స్టాక్ అందు బాటులో ఉంచాలి. పెండింగ్‌లో ఉన్న రెండు లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలి. విద్యుత్ శాఖ స్టోర్లలో వ్యవసాయ విద్యుత్‌కు అవసరమైన పరికరాలను నిల్వ ఉంచాలి. రైతుల పంటలు ఎండి పోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి" అని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కొనసాగితే రైతులు మరింత ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# వరద కాలువ చివరి ఆయకట్టుకు వరకు సాగునీరు

**-మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యే ల జోక్యంతో కదలిక**

**మాడ్గులపల్లి//నల్గొండ//అక్టోబర్ 1:(తెలంగాణ పత్రిక):-**

నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వరద కాలువ చివరి ఆయకట్టు రైతులకు ఊరట కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగారు. జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల సహకారంతో వరద కాలువ చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల, వేములపల్లి మండలం మొల్కపట్నం చివరి ఆయకట్టు కింద సుమారు వందల ఎకరాలలో వరి, పత్తి సాగు చేసిన రైతులు నీటి ఎద్దడితో అల్లాడుతు న్నారని, లేనినో ప్రభావంతో వర్షాలు లేక చెరువులు, కుంటలు ఎండిపోయి, భూగర్భ జలాలు అడుగంట డంతో బోర్లపై ఆధారపడి పంటలను కాపాడుకోలేక రైతులు ఆందోళన చెందుతున్న విషయాన్ని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో తాను మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సహకారంతో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే లను కలిసి పరిస్థితిని వివరించగా వారు వెంటనే స్పందించి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యనిర్వహక కార్యదర్శి, ఈఈ, డీఈలతో మాట్లాడి క్షేత్రస్థాయి పర్యటనకు ఆదేశించారని తెలిపారు. నీటిపారుదల అధికారులు నాగార్జునసాగర్ నియోజక వర్గ పరిధి లోని యాచారం, రామడుగు,గారకుంటపాలెం, కన్నె కల్, జాజులగూడెం ప్రాంతాల్లో పర్యటించి వరద కాలువను పరిశీలించడం. అధికారుల పరిశీలనలో



విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయన్నారు. యాచారం ఛానల్ ద్వారా అధిక నీరు మళ్లిపోవడం, కన్నెకల్ సమీపంలోని గడ్డికుంట వద్ద భారీ లీకేజీ, పెద్దవూర సరిహద్దులో అనధికారిక తూము ద్వారా నీరు వృథా, జాజులగూడెం వద్ద కాలువ గండ్లను గుర్తించి యాచారం ఛానల్ ను తాత్కాలికంగా మూసివేసి, అనధికార తూములను నియంత్రించి, లీకేజీలను అరికట్టే పనులు ప్రారంభించారని అధికా రులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వేణుగోపాల్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం వరద కాలువ నీటి మట్టం 6 అడుగులకు అంగుళం తక్కువగా ఉందని, మరో 5 నుంచి 7 అంగుళాల మేర నీటి మట్టం పెరిగితే తోపుచర్ల చివరి ఆయకట్టు వరకు నీరు సాఫీగా చేరుతుందని అధికారులు ఎంపీ రఘువీర్ రెడ్డికి నివేదించారని తెలిపారు. దీంతో ఎంపీ తక్షణమే నీటి విడుదల పెంచాలని, వృథాను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తోపుచర్ల గ్రామానికి చెందిన ఎత్తిపోతల పథకం పెండింగ్ లో ఉందని, దీని పనులు త్వరలో ప్రారంభించేలా ఎంపీ రఘువీర్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడారని ఆయన తెలిపారు. చివరి ఆయకట్టు రైతులకు నీరందించే వరకు తోపుచర్ల స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి కాలువ వెంట కాపలా ఉండి అక్రమ తూములను అరికడతామని, కాలువలో నీటి వృథాను అరికట్టి ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గడ్డం వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**-రెండో విడతలో 106 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ**

**-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**



**కామారెడ్డి ,అక్టోబర్ 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)**

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన వివరించారు .కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు ఎంపికైన దాదాపు 106 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించిన ఆయన, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ**

ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం ఒక ఇల్లు కాదు.. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక. సొంతింటి కల నెరవేర్చాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోంది" అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులకు సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. సంక్షేమంతో పాటు రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, పట్టణాభివృద్ధి వంటి రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన తెలిపారు. పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, విద్యా సంస్థలు, క్రీడా మైదానాలు తదితర రంగాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నాం. పేదలకు ఇల్లు, రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక సాధికారత, యువతకు ఉపాధి, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని షబ్బీర్ అలీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ నాణ్యమైన నిర్మాణాలను చేపట్టాలని, ఇళ్ల నిర్మాణంలో అధికారులు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి, వైస్ చైర్మన్ కాసార్ల గోదావరి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, కౌన్సిలర్లు వాజీద్, జావీద్, సావిత్రి, అఖిల, స్వప్న, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, యూనుస్, షేరు, అన్వార్, మన్సూర్, గంగాధర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

